రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 250 మంగళవారం 23-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

### లొట్టపిట్ట గండి నుండి మొదలైన ఆదివాసీ

## "ధర్మయుద్ధ జన చైతన్య జోడోయాత్ర"


"ఈనెల 28వ తారీకు న లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఎజెండాతో తలపెట్టిన చలో భద్రాచలం కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగంగా,సెప్టెంబర్ 22 ధర్మ యుద్ధ జనచైతన్య జోడో యాత్ర పస్రా బీర మయ్య గుడి నుండి ప్రారంభం అయ్యింది జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ కు అడుగు అడుగున ఆదివాసీ జనం స్వాగతాలు పలికారు, తర్వాత ఏటూరు నాగారం లోని కుమురం భీం దాదాకు విగ్రహానికి నివాళులర్పించి దీవెనలు తీసుకున్నారు ఆ తర్వాత జోడో యాత్ర యువ నాయకుడు ఇండ్ల సమయ బృందం స్వాగతం పలుకగా వాజేడు చేరుకొని చలో భద్రా చలం బహిరంగ సభ కబురును పిసా చట్టం మొబిలైజేషన్ టీంకు అందజేశారు. చీకుపెల్లి గొంది వారివేల్పు ముయ్యాలమ్మ కు ధర్మ యుద్ధ బహిరంగ సభ కబురు అందజేశారు"

- సెప్టెంబర్ 28 చలో భద్రాచలం భాగంగా విజయ వంతంగా అశ్వరావుపేట సన్నాహకసభ, మహార్యాలీ
- భారీ ర్యాలీలో వివిధరాష్ట్రాల కు చెందిన ఆదివాసీ పరిశోధక విద్యార్థి బృందాలు
- రాజకీయాలకు అతీతంగా జాతి అస్తిత్వమే ధ్యేయంగా, లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించడమే జెండా ఎజెండగా 5వ షెడ్యూల్ లో కధం తొక్కిన ఆదివాసి జనరాసులు,
- రేలా పాటలు, కొమ్ము నృత్యాలు,డోలి తుడుం మోతలు, చెంచు, కొండరెడ్ల, విభిన్న ఆదివాసీ సాంస్కృతిక, కళారూపాలతో దద్దరిల్లిన ఐదవ షెడ్యూల్ ప్రాంతం..







4



## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

- ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు హతం
- ఇద్దరూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారే
- ఘటన స్థలం నుంచి ఎకె47 రైఫిల్ స్వాధీనం
- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్

మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని,

మిగతా 2లో




## జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం

- సీఎం రేవంత్ రెడ్డి
- కేంద్రం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్న సీఎం రేవంత్
- నష్టపరిహారంగా ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వాలని డిమాండ్
- ఈ అంశాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి విజ్ఞప్తి
- కేంద్రానికి లేఖ రాయనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్:సవరించిన వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) రేట్లు సోమవారం నుంచి అమల్లోకి రావడంతో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ. 7,000 కోట్ల భారీ నష్టం వాటిల్లుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాలపై ఇలాంటి భారాలు మోపుతూ కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ఈ నష్టాన్ని కేంద్రమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.సోమవారం సింగరేణి ఉద్యోగులకు బోనస్ ప్రకటించేందుకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఓ ప్రశ్నకు సమాధానంగా సీఎం ఈ వ్యాఖ్యలు

మిగతా 2లో

## సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘడ్ సర్కార్ అంగీకారం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదిపై తలపెట్టిన సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర ప్రభుత్వం సూత్రప్రాయంగా సమ్మతి తెలియజేసింది. సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సీనియర్ అధికారులతో కలిసి రాయపూర్‌లో ఛత్తీస్‌గడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి కలుసుకుని సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులను మంత్రి ఉత్తమ్ వివరించారు. దాంతో సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌ఓసీ) ఇచ్చేందుకు సిద్ధమని ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సూత్రప్రాయంగా అంగీకరించారు. సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఛత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయి సానుకూల ప్రతిస్పందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం ప్రాజెక్టు సాధనలో కీలక మలుపు అని మంత్రి ఉత్తమ్ అభివర్ణించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాస బాధ్యతను పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని వివరిస్తూ ఒక పత్రాన్ని సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఎన్‌ఓసీ అనేది కేంద్ర జల సంఘం

మిగతా 2లో

## ఓటుకు నోటు కేసు.. సుప్రీంలో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్



2లో

## అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి

- ప్రభుత్వానికి కవిత సవాల్
- గాజులరామారంలో పేదల ఇళ్ల కూల్చివేతపై తీవ్ర ఆగ్రహం
- మళ్లీ బుల్డోజర్ వస్తే అడ్డుగా నిలబడతానని హెచ్చరిక
- బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, 50 వేల సాయం డిమాండ్



2



## కాంగ్రెస్ కు ఓటు వేస్తే బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే

హైదరాబాద్ : "ఈ ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు కూల్చివేస్తోంది?" అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిలదీశారు. సెలవుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందని అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తలతో కెటిఆర్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఆదివారం గాజుల రామారాంలో సెలవురోజునే పేదల ఇళ్లు కూల్చారని మండిపడ్డారు. రేపు జూబ్లీహిల్స్ లోని బోరబండకు కూడా సిఎం రేవంత్ రెడ్డి హైడ్రాతో వస్తారని, కాంగ్రెస్

మిగతా 2లో

## రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది కాళేశ్వరమే: హరీశ్



2

# వరుణుడి దండయాత్ర

69.5మిమీ. అత్యధిక వర్షపాతం నమోదైంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. సోమవారం శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అలూరి, విశాఖ, అవకాపల్లి, చిత్తూరు. తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని.. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.తెలంగాణ విషయానికొస్తే.. తూర్పు మధ్య బంగాళాఖాతం దాని సమీపంలోని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడనుంది. పశ్చిమ వాయువ్యదిశలో కదిలి వాయువ్య దాని సమీపంలోని పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంలో దక్షిణ ఒడిస్సా ఉత్తర ఆంధ్ర కోస్తా తీరం సమీపంలో ఈనెల 26వ తేదీ నాటికి అల్పపీడనం వాయుగుండంగా బలపడే ఛాన్స్ ఉంది. ఆపై వాయుగుండం దక్షిణ ఒడిస్సా ఉత్తరాంధ్ర కోస్తా తీర ప్రాంతంలో ఈ నెల 27వ తేదీ నాటికి తీరాన్ని దాటుతుందని అన్నారు. దీని ప్రభావంతో సోమ, మంగళవారాల్లో తెలంగాణలోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురుస్తుందని.. అలాగే అక్కడక్కడ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. అటు సోమవారం తెలంగాణలోని నిర్మల్, నిజామాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షం కురుస్తాయంది.గ్రేటర్ హైదరాబాద్‌లో సోమవా రం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా ఆకాశమం తా మేఘావృతమై కుండపోతగా వర్షం పడింది. ఏకంగా 10.15 సెం.మీ.లుగా భారీగా వాన కురవడంతో నగర రోడ్లు నదులుగా మారాయి. లోతట్టు ప్రాంతాలు జలాశయాలుగా మారా యి. బంజారాహిల్స్ హకీంపేట్‌లో ఓ గోడకూలింది. పలు వాహనాలు కొట్టుకుపోయాయి. పలు ప్రాంతాల్లోని బస్తీలు, కాలనీల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారిం ది. గంటలకొద్ది రోడ్లపైనే వానల్లోనే వాహనాలు నిలిచి ప్రయాణికులు, వాహనదారులు అవస్థలకు గురయ్యారు.బంజారాహిల్స్ లో 10.15 సెం.మీ.లు. శ్రీనగర్ కాలనీలో 9.5 సెం.మీ.లు, ఖైరతాబాద్ పరిధిలో 8.5 సెం.మీ.లుగా వర్షపాతం నమోదైంది. దీంతో రాజ్‌భవన్‌రోడ్, పంజాగుట్ట, లకిడీకాపూల్, సెక్రటరియే ట్ ఖైరతాబాద్ కూడలి, ఐటికారిడార్, మాదాపూర్ ప్రాంతాల్లో వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. వాహనాలు బంపర్ టు బంపర్ అన్నట్టుగా కిక్కిరిసిపోయి, ట్రాఫిక్‌లోనే చిక్కిపోయాయి. ఒక కిలోమీటర్ వెళ్ళేందుకు కనీసంగా గంట సమ యం పట్టింది. నగరంలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. మెహిదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, టోలిచౌక్, వనస్థలిపురం ప్రాంతాల్లో వాహనాలు కొట్టుకుపోయాయి. కూకట్‌పల్లి, మియాపూర్, అమీర్‌పేట, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీ నగర్ వంటి ప్రాంతాల్లో రహదారులపై వరదనీరు నిలిచిపోయింది. నగరవ్యాప్తంగా క్యూమిలో నింబస్ మేఘాల వల్ల కురిసిన వర్షం నగరాన్ని అతలాకుతలం చేసింది. మధ్యాహ్నం మూడు గంటల నుంచి తేలికపాటి జల్లులు పడుతుండగా.. ఆ తర్వాత జోరువానగా మారింది. బేగంపేట, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం నేపథ్యంలో జీహెచ్ఎంసీ, హైడ్రా, డి ఆర్ఎఫ్, ట్రాఫిక్ సిబ్బందిని ఐఎండి అప్రమత్తం చేసింది

## జీఎస్టీ సంస్కరణల వల్ల తెలంగాణకు రూ.7 వేల కోట్ల నష్టం

చేశారు. కొత్త జీఎస్టీ విధానం వల్ల తగ్గే ఆదాయాన్ని పూడ్చేందుకు కేంద్రం ఐదేళ్ల పాటు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (%ఎ+ఖీ%) అందించాలని కోరారు. "జీఎస్టీ శ్లాబుల్లో మార్పుల వల్ల ఆదాయం కోల్పోతున్న రాష్ట్రాలను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది" అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసుకున్న ఆదాయం ప్రకారమే ప్రణాళికలు సిద్ధం చేసుకుందని, ఇప్పుడు ఈ నష్టం వల్ల వాటిపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు.ఈ విషయాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి తీసుకెళ్లి, తెలంగాణకు నష్టపరిహారం ఇప్పించేలా చొరవ చూపాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్రానికి లేఖ రాస్తారని తెలిపారు. గతంలో జీఎస్టీని ప్రవేశపెట్టినప్పుడు 14 శాతం కంటే ఎక్కువ ఆదాయం కోల్పోయిన రాష్ట్రాలకు కేంద్రం %ఎ+ఖీ% ప్రకటించిందని, ఇప్పుడు రెండో దశ సవరణల్లోనూ అదే విధానాన్ని మరో ఐదేళ్లు కొనసాగించాలని ఆయన సూచించారు.సెప్టెంబర్ 3న ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఈ ఆందోళనలను వ్యక్తం చేశారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గితే.. విద్య, వైద్యం వంటి నిత్యావసర సేవలు, సంక్షేమ పథకాలపై తీవ్ర ప్రభావం పడుతుందని ఆయన ఆ సమావేశంలోనే నివేదించారు. నిధుల కొరత వల్ల మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు నిలిచిపోయి, రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడుతుందని ఆయన హెచ్చరించిన విషయం తెలిసిందే. సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సాధించిన లాభాల్లో కార్మికులకు ప్రభుత్వం వాటా ప్రకటించింది. సోమవారం హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా సింగరేణిని తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సాధనలో సింగరేణి కార్మికుల పోరాటాన్ని చరిత్ర ఎప్పటికీ మరువదని, రాష్ట్ర సాధన ప్రక్రియలో ప్రత్యేక పాత్ర పోషించిన సింగరేణి కార్మికులను తమ పార్టీ, ప్రభుత్వం ఎప్పటికీ గుర్తిస్తూనే ఉంటుందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సింగరేణిని లాభాల బాటలో నడిపించేందుకు కార్మికులు ఎంతో కృషి చేస్తున్నారని అందుకే సింగరేణి లాభాల్లో కార్మికులకు 34 శాతం వాటాలు పంచాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.
సింగరేణి మొత్తం ఆదాయం రూ.6,394 కోట్లు అని, అందులో రూ.4,034 కోట్లు భవిష్యత్ పెట్టుబడులకు కేటాయించామని సిఎం రేవంత్ చెప్పారు. రూ. 2,360 కోట్లు నికర లాభాలు వచ్చాయని అందులో 34 శాతం రూ.819 కోట్లు పర్మినెంట్ కార్మికులకు బోనస్ కోసం కేటాయించినట్లు సిఎం రేవంత్ తెలిపారు. గతేడాది కాంట్రాక్టు కార్మికులకు రూ.5,000ల బోనస్ ఇచ్చామని ఈసారి రూ. 5,500లు అందిస్తున్నామని సిఎం పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు ఇప్పటికే దసరా అడ్వాన్స్ రూ.25 వేలు ఇచ్చామని సిఎం రేవంత్ అన్నారు. సింగరేణికి విద్యుత్ సంస్థలు, విద్యుత్ సంస్థలకు ప్రభుత్వం బకాయి ఉందన్నారు. ఇది క్లిష్టమైన సమస్య అని, ఆదాయం పెరగకుండా, ధరలు పెంచకుండా ఏం చేయాలన్న విషయమై ఆలోచిస్తున్నామని ఆయన తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి 2 బ్లాక్‌లు కోల్పోయిందని, 2 కోల్ బ్లాక్‌లు ప్రైవేటు వ్యక్తులు దక్కించుకున్నారని సిఎం రేవంత్ చెప్పారు. కోల్ బ్లాక్‌లను తిరిగి ప్రభుత్వం తీసుకునే ప్రయత్నం చేస్తామన్నారు. ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టిన గనులను కూడా సింగరేణికి అప్పగించేలా చూడాలని కార్మికులు కోరారని సిఎం అన్నారు. ప్రైవేటు భాగస్వామ్యం పెరుగుతూ పోతే భవిష్యత్‌లో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఈ సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా కేంద్రంతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. భవిష్యత్‌లో కార్మికులకు అండగా ఉంటామని సింగరేణి సంస్థను లాభాల బాటలో పయనించేందుకు కృషి చేస్తామని చెప్పారు. కార్మికులకు దీపావళికి కూడా బోనస్ ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్ బాబు, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల్, ఎంపిలు రఘురాం రెడ్డి, బలరాం నాయక్, సింగరేణి సిఎండి బలరాం, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

హైదరాబాద్:ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది. మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుంటున్న సమయంలో ఆ పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగి లింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు దాదా (63), కడారి సత్యనారాయణ రెడ్డి అలియాస్ కోస దాదా (37) మృతి చెందినట్లు నారాయణపూర్ పోలీసులు ధృవీకరించారు. 40 లక్షల రూపాయల చొప్పున రివార్డు ఉన్న ఈ ఇద్దరు తెలుగు మావోయిస్టులు స్వస్థలం కరీంనగర్ జిల్లా అని వివ రించారు. ఘటనాస్థలి నుంచి పోలీసులు ఎకె 47 తుపాకీ, ఒక ఇన్సాస్ రైఫిల్, ఒక గ్రనేడ్ లాంఛర్, మావోయిస్టు సాహిత్యం, ప్రచార సామగ్రి, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఇద్దరు బస్తర్ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలను నిర్వ హిస్తున్న 'దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ'లో మూడు దశాబ్దాలకు పైగా చురుకుగా పాల్గొన్నారన్నారు.బస్తర్‌లో జరిగిన అనేక హింసాత్మక సంఘటనలకు వారు సూత్ర ధారులని ఎస్పి వెల్లడించారు .'రాజు దాదాను గుడ్సా ఉసేండి, విజయ్, వికల్ప్ అనే మారుపేర్లతో కూడా పిలుస్తారు, అయితే కోసా దాదాను గోపన్న, బుచ్చన్న అని కూడా పిలుస్తారు. ఛత్తీస్‌గఢ్‌లో వారి తలలపై ఒక్కొక్కరికి రూ. 40 లక్షల రివార్డులు ఉన్నాయి' అని చెప్పారు. ఇతర రాష్ట్రాలు, ఏజెన్సీలు ప్రకటించిన నేర చరిత్రలు, రివార్డులకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. 'ఈరోజు, మన భద్రతా దళాలు నక్సలైట్లపై మరో పెద్ద విజయాన్ని సాధించా యి. మహారాష్ట్ర%-%ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని నారాయణపూర్‌లోని అబుజ్మద్ ప్రాంతంలో, మన దళాలు ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యుడు నక్సల్ నాయకులను %-% కట్టా రామచంద్ర రెడ్డి, కద్రి సత్యనారాయణను హత మార్చాయి' అని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎక్స్‌లో పోస్ట్ చేశారు.వచ్చే ఏడాది మార్చి 31 నాటికి దేశం నుండి నక్సలిజం నిర్మూలించబడు తుందని షా అనేక సందర్భాలలో చెప్పారు. తాజా చర్యతో, ఈ సంవత్సరం ఇప్పటివరకు ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 249 మంది నక్సలైట్లు మరణించారు. వారిలో, ఏడు జిల్లాలతో కూడిన బస్తర్ డివిజన్‌లో 220 మందిని నిర్మూలించగా, మరో 27 మంది రాయ్‌పూర్ డివిజన్‌లోని గరియాబంద్ జిల్లాలో కాల్పులు జరిపారు. దుర్గ్ డివిజన్‌లోని మొహ్లా-మన్‌పూర్-అంబాఘర్ చౌకి జిల్లాలో మరో ఇద్దరు నక్సలైట్లు మరణించారు.
సెప్టెంబర్ 11న, రాష్ట్రంలోని గరియాబంద్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నిషేధిత సిపిఐ (మావోయిస్ట్) మోడెమ్ బాలకృష్ణ కేంద్ర కమిటీ సభ్యుడు (సిసిఎమ్) సహా పది మంది నక్సలైట్లు మరణించారు. నిషేధిత మావోయిస్టు సంస్థపై నిర్ణయాత్మక కార్యకలాపాలు ఆ సంస్థకు పెద్ద ఎదురుదెబ్బ తగిలాయని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్‌రాజ్ పి అన్నారు. ప్రతికూల వాతావరణం ఉన్నప్ప టికీ, బస్తర్‌లోని పోలీసులు, భద్రతా దళాలు తమ నిబద్ధతలో కేంద్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాల దార్శనికతకు, బస్తర్ ప్రజల ఆకాంక్షలకు అనుగుణం గా పనిచేస్తున్నా యన్నారు. కాగా, పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేతలు హతమయ్యారన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపు తోంది.రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావు పల్లె స్వగ్రామమైన కడారి సత్యనారాయణ రెడ్డి యువకుడిగా ఉన్నప్పుడే విప్లవ భావాలకు ఆకర్షితుడై ప్రభుత్వ నిషేధిత మావోయిస్టు పార్టీలో చేరారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత 40 ఏళ్ల నుండి ఇంటికి దూరమై విద్యార్థి దశ నుండే అనేక విప్లవ పోరాటాల్లో పాల్గొన్నారని పలు సందర్భాల్లో వచ్చిన వార్తా కథనాలతో తమకు తెలిసిందని వెల్లడిస్తున్నారు. గ్రామానికి చెందిన కడారి కృష్ణారెడ్డి, అన్నమ్మల దంపతులకు రెండో కొడుకు కడారి సత్యనారాయణ రెడ్డి అని మొదటి కొడుకు కడారి కరుణాకర్ రెడ్డి ఎంఈఓ గా పదవీ విరమణ పొందాడని తెలిపారు. పలుమార్లు కుటుంబ సభ్యులకు పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి లొంగిపోయేలా చొరవ చూపాలని సూచించారు. గత తొమ్మిది ఏళ్ల క్రితమే కడారి సత్యనారాయణ తల్లిదండ్రులు చనిపోయారు. తల్లిదండ్రుల మృతి వార్త తెలిసైన స్వగ్రామానికి వస్తాడని పోలీసులు భావించారు. కానీ ఇప్పటివరకు అతను ఎలా ఉంటాడో కూడా తమకు తెలియదని పలుమార్లు కుటుంబ సభ్యులను ఫోటో కూడా పోలీసులు అడిగారని గ్రామస్తులు చెబుతున్నారు. ఆయనపై ప్రభుత్వం రివార్డు కూడా ప్రకటించిందని తెలుపుతున్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యునిగా ఎదిగిన ఆయనను చూసేందుకు గ్రామస్తులు ఆసక్తి చూపుతున్నారు ఒకవేళ పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగిస్తే ఎన్నో ఏళ్ల క్రితం దూరమైన ఆయన స్వగ్రామానికి చేరుకున్నట్లు అవుతుందని వెల్లడిస్తున్నారు.

## సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌ఘడ్ సర్కార్ అంగీకారం

ఆమోదం పొందడానికి అవసరమైన చివరి అంతర్రాష్ట్ర అనుమతిగా ఉందన్నారు. ఎన్‌ఓసి లేకుండా సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ముందుకు సాగలేదని ఆయన స్పష్టం చేశారు.
ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి వద్ద పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమ్మక్కసాగర్ బ్యారేజ్ ములుగు జిల్లాలోని తుపాకులగూడెంలో నిర్మాణంలో ఉందని వివరించారు. 83 మీటర్ల పూర్తి రిజర్వాయర్ లెవల్ వద్ద 6.7 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో రూపకల్పన చేయబడిన ఈ ప్రాజెక్టు ఇంద్రావతి సంగమం దిగువన గోదావరి నదిపై ఉందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీడు భూములు, ఫ్లోరైడ్ ప్రభావిత జిల్లాలుగా ఉన్న నల్లగొండ, వరంగల్‌లోని ప్రాంతాలకు తాగునీటి, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగినట్లు ఆయన వివరించారు. తాగునీటి కొరతను మాత్రమే కాకుండా భారీ స్థాయిలో సాగునీటి ప్రయోజనాలను కూడా ఈ ప్రాజెక్టు అందిస్తుందన్నారు.ప్రాజెక్టు ప్రణాళికల ప్రకారం, సమ్మక్కసాగర్ ప్రాజెక్టు శ్రీరాంసాగర్ ప్రాజెక్టు రెండో స్టేజి కింద 1.78 లక్షల హెక్టార్ల ఆయకట్టును స్థిరపరచడమే కాకుండా రామప్ప-పాకాల లింక్ కెనాల్ కింద 12,146 హెక్టార్ల కొత్త ఆయకట్టును సృష్టిస్తుందని వివరించారు. ఈ అదనపు సాగునీటి సామర్థ్యం వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగామ ఖమ్మం, నల్లగొండ జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు సుదీర్ఘ కాలంగా ఎదుర్కొంటున్న అనిశ్చిత పరిస్థితులకు ఇది శాశ్వతపరిష్కారం అవుతుందని మంత్రి ఉత్తమ్ తెలిపారు.
తాగునీటి అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ నల్లగొండ, వరంగల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలు అధిక ఫ్లోరైడ్ కారణంగా భూగర్భజల కలుషితం వల్ల చాలా కాలంగా ప్రభావితమవుతున్నాయని తెలిపారు.



భూగర్భజలాలపై ఆధారపడడం తగ్గించడానికి గోదావరి ఆధారిత సురక్షితమైన నీటిని అందించడానికి సమ్మక్కసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదన చేసినట్లు వివరించారు. సాగునీరు, తాగునీటి అవసరాలను ఏకకాలంలో తీర్చడం ద్వారా తెలంగాణలో లక్షలాది మందికి ఈ ప్రాజెక్టు ప్రాణాధారంగా మారుతుందని భావిస్తున్నట్లు వెల్లడించారు. బ్యారేజ్‌తో పాటు ప్రాజెక్టులో విస్తృత సహాయక మౌలిక వసతులు ఉన్నాయి. కమాండ్ ప్రాంతాలకు నీటిని తరలించడానికి యాక్సెస్ ఛానెళ్ళు, గ్రావిటీ కెనాల్స్ ఉండేలా ప్రణాళిక చేశారు. భారీ పరిమాణంలో నీటి ప్రవాహాన్ని నిర్వహించడానికి మూడు పంప్ హౌస్‌లు, డెలివరీ సిస్టమ్ కూడా ఉన్నాయి. దాదాపు 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్ తో ఇది నాలుగు టన్నెల్‌లుగా ఈ ప్రాజెక్టును విభజించారు. ఒక్కోటి 8 మీటర్ల వ్యాసంతో, 182 క్యూసెక్స్ ప్రవాహ సామర్థ్యాన్ని సరఫరా చేస్తుంది. ఈ టన్నెల్‌లు, క్రాస్ డ్రైనేజ్ పనులు, నియంత్రణలు మరియు కాలువలపై రోడ్డు వంతెనలు ప్రాజెక్టు ఇంజనీరింగ్ రూపకల్పనకు వెన్నెముకగా నిలుస్తాయి.సమ్మక్కసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ రాష్ట్రం ప్రయోజనాల తర్వాత కూడా ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ ఛత్తీస్‌గఢ్‌లోని బిజాపూర్ జిల్లాలోని భూపాలపట్నం తహసీల్‌లోకి విస్తరించి ముంపు కలిగిస్తుందని, సుమారు 13.06 హెక్టార్ల భూమి, 54.03 హెక్టార్ల నది ప్రాంతంతో పాటు 6.35 హెక్టార్ల నాళా భూమి ప్రభావితమవుతుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రభావంపై ఛత్తీస్‌గఢ్ ఇప్పటికే తన ఆందోళనలను వ్యక్తపరిచిందని ఆయన గుర్తు చేశారు. ఈ ఆందోళనలను తెలంగాణ గుర్తించి తదనుగుణంగా వ్యవహరించిందని తెలిపారు.

## కాంగ్రెస్ కు ఓటు వేస్తే బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే : కెటిఆర్

కు ఓటు వేస్తే బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లేనని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ స్థలాలు, చెరువుల్లో ఇళ్లు కట్టిన కాంగ్రెస్ నేతల జోలికి వెళ్లడం లేదని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసిందని ధ్వజమెత్తారు. బిఆర్ఎస్ కార్యకర్త సర్దార్ కు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనది అని కెటిఆర్ హామి ఇచ్చారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణ భవన్ కేవలం పార్టీ కార్యాలయం కాదని, ప్రజల సమస్యలు పరిష్కరించే 'జనతా గ్యారేజ్' అని ఆయన ప్రకటించారు. ఎవరికి ఏ కష్టం వచ్చినా ఇక్కడికి రావచ్చని, న్యాయ సహాయం కోసం నిపుణులైన న్యాయవాదులు అందుబాటులో ఉంటారని భరోసా ఇచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) అలైన్‌మెంట్ వల్ల నష్టపోతున్న రైతులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. నల్గొండ, సూర్యాపేట, గజ్వేల్, సంగారెడ్డి నియోజకవర్గాల నుంచి వచ్చిన బాధితులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నిర్వాసితులతో తామే స్వయంగా రోజుల తరబడి చర్చలు జరిపి, మెరుగైన పరిహారం, ఇళ్లు ఇచ్చి ఒప్పించామని గుర్తుచేశారు. కానీ, ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు రైతుల సమస్యలు తెలుసుకునేందుకు క్షేత్రస్థాయికి వెళ్లడానికే ముఖం చాటేస్తున్నారని ఆయన ఆరోపించారు.గతంలో ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) విషయంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే అలైన్‌మెంట్లు మార్చి రైతులను ఇబ్బందులకు గురిచేసిందని కేటీఆర్ విమర్శించారు. అలైన్‌మెంట్లు మార్చి పేదల జీవితాలతో ఆడుకోవడం కాంగ్రెస్‌కు కొత్తేమీ కాదని అన్నారు. ఆర్ఆర్ఆర్ అలైన్‌మెంట్‌ను శాస్త్రీయంగా ఖరారు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు.ఈ పోరాటంలో రైతులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచేందుకు గ్రామ గ్రామాన తీర్మానాలు చేసి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని ఆయన రైతులకు సూచించారు. అలా చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చి సమస్యను పరిష్కరిస్తాయని తెలిపారు.

## అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి: ప్రభుత్వానికి కవిత సవాల్

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఆయన కబ్జా చేశారంటున్న 12 ఎకరాల భూమి సంగతి ఏంటని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. గాజులరామారంలో హెచ్ఎండీఏ చేపట్టిన కూల్చివేతల బాధితులను పరామర్శించిన ఆమె, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.గాజులరామారంలో పర్యటించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడారు. కూలిపని చేసుకుని బతికే పేదల ఇళ్లను కూల్చడంలో హీరోయిజం ఏముందని హెచ్ఎండీఏ అధికారులను నిలదీశారు. "పెద్దవాళ్లు చేసిన ఎకరాల కొద్దీ కబ్జాలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? ముందు అరికెపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతి తేల్చండి" అని ఆమె డిమాండ్ చేశారు. పండుగ సమయంలో పేదల జీవితాలతో ఆడుకోవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆదివారం రోజున ఇళ్లు కూల్చడం అమానుషమని మండిపడ్డారు.కూల్చివేతలకు గురైన బాధితులకు ప్రభుత్వం తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని, తక్షణ సాయంగా రూ. 50 వేలు అందించాలని కవిత డిమాండ్ చేశారు. వచ్చే నెల 6వ తేదీలోగా బాధితులకు న్యాయం జరగకపోతే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. "మళ్లీ ఇక్కడికి బుల్డోజర్ వస్తే, దానికి అడ్డుగా నిలబడే మొదటి వ్యక్తిని నేనే అవుతా" అని ఆమె హెచ్చరించారు. వెంచర్లు వేసి అమ్మిన వారి నుంచి బాధితులకు డబ్బులు తిరిగి ఇప్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.
ముఖ్యమంత్రి ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని, ఆయన తన గడీ దాటి రావడం లేదని కవిత విమర్శించారు. ప్రజా పాలన అంటూనే ప్రజల గోడు వినేవారే కరవయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి రాష్ట్రంలో ఉందని దుయ్యబట్టారు. బాధితుల వివరాలు తానే స్వయంగా సేకరించి, ప్రభుత్వ కార్యాలయానికి వస్తానని, ఎక్కడికి రావాలో చెప్పాలని సవాల్ విసిరారు. దశాబ్దాలుగా ప్రభుత్వాలు మారినా పోచమ్మ బస్తీ పరిసరాల్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడలేకపోయారని, ఇప్పుడు హడావుడిగా వచ్చి పేదలపై ప్రతాపం చూపడం దారుణమని అన్నారు.

## రైతుల జీవితాల్లో వెలుగులు నింపింది కాళేశ్వరమే: హరీశ్

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభమైన నేపథ్యంలో ఫ్యాక్టరీని మాజీ మంత్రి హరీష్ రావు (%మీూా ఋతీఅంష్ట్ర ఋశీ%) సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీలు యాదవ రెడ్డి, దేశపతి శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ. ఈ ప్లాంట్ కల సాకారం అవడం అనేది గొప్ప విజయమని అన్నారు.. వేలాదిమంది రైతుల జీవితంలో ఒక గుణాత్మకమైన మార్పు తీసుకువచ్చే, దశ దిశను మార్చే ఫ్యాక్టరీ ఇది అని పేర్కొన్నారు."కెసిఆర్ గారు చేపట్టిన సాగునీటి పనులు, కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సీతారామ, దిండి ఎత్తిపోతల పథకం, చెరువులు, చెక్ డ్యాములతో ఈ రాష్ట్రం సస్య శ్యామలమై భూగర్భ జలాలు 6 మీటర్లు పెరిగాయి. కేసీఆర్ గారు చేపట్టిన ప్రాజెక్టుల వల్ల పాలమూరు గాని, కాళేశ్వరం గాని, సీతారామ గాని వాటి ఫలితంగా తెలంగాణ ప్రాంతమంతా పామాయిల్ పంట సాగుకు అనుకూలంగా మారింది. కేసీఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో ఆయిల్ ఫాం సాగు అవుతున్నది" అని హరీశ్ ) అన్నారు.రైతుల జీవితాల్లో వెలుగులు వచ్చిందంటే కారణం కాళేశ్వరమే అని హరీశ్ పేర్కొన్నారు. "బోరు బండ్లు మాయమైనాయి అంటే కారణం కాళేశ్వరం. వరి వండుతుంది కానీ ఎకరానికి 30,000 కంటే ఎక్కువ మిగలదు. ఇప్పుడు రేవంత్ రెడ్డి పుణ్యమాని ఎరువులు దొరకక వరి కష్టమైంది. కానీ ఆయిల్ ఫామ్ సాగు లాభసాటిగా ప్రతినెల జీతం పడ్డట్టు రైతుకు ఆదాయం వస్తుంది. చుట్టుపక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీ వరప్రదాయిని కాబోతున్నది. విత్తనం నాటింది బీఆర్ఎస్%ౌ% కానీ పండ్లు తినడానికి మాత్రం బయలుదేరింది కాంగ్రెస్ వాళ్లు" అని హరీశ్ పేర్కొన్నారు.
"ఈ ఫ్యాక్టరీ రావడానికి వెనుక కష్టం ఎవరిది? తంట ఎవరిది? చెమట చుక్కలు చిందించింది ఎవరు అనేది ప్రజలకు తెలుసు. 2022 ఏప్రిల్ నాడు ఆనాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గారి చేతుల మీద శంకుస్థాపన చేసింది మన ప్రభుత్వం. ఇవాళ రేవంత్ రెడ్డి రిబ్బను కత్తిరించడానికి కత్తెర్లు జేబులో పెట్టుకొని బయలుదేరిండు. కెసిఆర్ గారి ఆలోచన ప్రతి జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ పెట్టాలని ఉండే. 10 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు కోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు. మళ్లీ కేసీఆర్ గారు వస్తారు. జిల్లాకు పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తారు. వరిలో, మక్కలో తిప్పి తిప్పి కొడితే 60, 70 వేల కంటే లాభం లేదు. ఇకముందు కోకో పంట వైపు అడుగులు వేద్దాం. ఫ్యాక్టరీ ప్రారంభమై నిన్ననే ట్రయలు కూడా ప్రారంభించారు.. పామాయిల్ లాభసాటి పంట రైతులు అందరూ పామాయిల్ పంటను వెయ్యండి. ఈ సంతోషంలో పాల్గొన్న మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు" అని హరీష్ హర్షం వ్యక్తం చేశారు.

## ఓటుకు నోటు కేసు.. సుప్రీంలో వాదనలు పూర్తి.. తీర్పు రిజర్వ్

హైదరాబాద్: ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయమన్నారు.

## పెబ్బేరు లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు






తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 22 పెబ్బేరు పట్టణ కేంద్రంలోని "లిటిల్ స్కాలర్స్ గ్రామర్ స్కూల్" లో "అటుకుల బతుకమ్మ" లో భాగంగా ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగినది. పాఠశాలలోని విద్యార్థులు రకరకాల పువ్వులతో బతుకమ్మలను తయారు చేసుకొని పాఠశాల ఆవరణలో చక్కగా ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పాల్గొని విద్యార్థినీ/ విద్యార్థులు అందరూ కూడా చక్కగా విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని" బతుకమ్మ"ను ప్రార్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు %దీ%. ప్రభావతి మేడం గారు, అకాడమిక్ ప్రిన్సిపల్ %+%. రామస్వామి సార్ గారు మరియు పాఠశాల ప్రధాన సలహాదారులు %వీ%. వెంకటయ్య గారు మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.

## రోగులకు ఆప్యాయతతో సేవలు అందించాలి. నర్సింగ్ విద్యార్థులతో గౌరవ నిరంజన్ రెడ్డి మాట ముచ్చట..





తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 22 బి.ఆర్.ఎస్ నాయకుణ్ణి తండ్రికి పరామర్శ. గోపాల్ పేట మండలం సాకలిపల్లి గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు శ్రీనివాస రెడ్డి గారి తండ్రి రామ్ రెడ్డి అనారోగ్యంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు పరామర్శించి వైద్యులను అడిగి పరిస్థితిని తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన రోగులను పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులను పేరు,పేరునా పలకరించి నర్సింగ్ కోర్స్ ఎంచుకొని రోగులకు సేవలు అందించాలన్న ఆలోచనను అభినందించారు. రోగుల పట్ల ఆప్యాయంగా ఉంటూ సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులు తమరి హయాములో ఎన్నో వైద్య,విద్యా సంస్థలు వచ్చి మాలో ఆత్మస్థైర్యం పెంచాయని అందుకు ధన్యవాదాలు తెలిపారు. గౌరవ నిరంజన్ రెడ్డి గారి వెంట జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,జోహెబ్ హుస్సేన్,చంద్రశేఖర్,గన్నోజు .మోహన్,నాగేంద్రం ఉన్నారు. నందిమల్ల.అశోక్జిల్లా మీడియా కన్వీనర్

## శ్రీరంగాపూర్ మండల్ నూతన ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



తొలి సమయం శ్రీరంగాపూర్ సెప్టెంబర్ 22శ్రీరంగాపూర్ మండల్ మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్సైని మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో పూల బోకెనతోసన్మానించడం జరిగింది. మండల కేంద్రంలో శాంతిభద్రతలు పరిరక్షించాలని మండల రైతులకు నాయకులకు ప్రజలకు అందుబాటులో ఉండి సేవా కార్యక్రమాలు అందించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించి ఎల్లవేళలా మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని నూతన ఎస్సై చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు వెంకటాపూర్ గ్రామం కాంగ్రెస్ కార్యకర్తలు గోవిందు, చిన్న రాముడు, చింతలయ్య, రాముడు, వీరస్వా

# శ్రీ లలితా దేవి ఆలయంలో అమ్మవారి మాలధారణ







**మొదటి రోజు బాలాత్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం.**

**నేటి నుంచి ఆలయంలో 9 రోజులు చండీ హెూమం.**

తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 22 వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రతిష్టించినశ్రీ లలితా త్రిపుర సుందరి దేవి ఆలయంలో 11 రోజులపాటు జరగనున్న దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి మాలధారణ 30 మంది స్వాములు, శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి సన్నిధానంలో దీక్షను స్వీకరించారు. 11 రోజులపాటు కఠినమైన దీక్ష చేస్తూ, ఉదయం, సాయంత్రం తల స్నానం ఆచరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు తోపాటు, సేవలో పాల్గొంటారు. ఆలయంలో తొమ్మిది రోజులపాటు నిర్వహించిన "చండీ హెూమం" కార్యక్రమంలో దంపతులు పాల్గొనడం జరుగుతుంది మొదటిరోజు గణపతి పూజ ,పుణ్యాహవచనం, కలషస్తపన, రక్షకంకణ ధారణ, అఖండ దీపస్తపనం, అనంతరం బాలత్రిపుర సుందరి దేవి అమ్మవారుగా ఆలయంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. మాలధారణ మాతస్వాములు, స్వాములకు ఆలయ కమిటీ సభ్యులు మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం పూజ అనంతరం అల్పాహార కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# ముగిసిన సేపక్ తక్రా క్రీడా పోటీలు

**పురుషుల విభాగంలో విన్నర్ గా హైదరాబాద్**

**బాలికల విభాగంలో విన్నర్ గా నిజామాబాద్**

**బహుమతులు ప్రధానం చేసిన డిఎస్పి వెంకటేశ్వరరావు**









తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 22వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈనెల 21 న ప్రారంభమైన 11వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెపక్ తక్రా క్రీడా పోటీలు సోమవారం తో ముగిశాయి. రెండు రోజులపాటు ఇంటర్ డిస్టిక్ టోర్నమెంట్ పోటీలకు తెలంగాణలోని గతంలో ఉన్న ఉమ్మడి పది జిల్లాల నుంచి పురుషుల విభాగం నుంచి పది జట్లు బాలికల విభాగం నుంచి 10 జట్లు ఈ పోటీలో పాల్గొన్నట్లు సెపక్తక్రా క్రీడా పోటీల ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నిర్వాహకులు బండారు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ సెపక్ తక్రా పురుషుల విభాగంలో హైదరాబాద్ జట్టు రన్నర్ గా నిలువగా విన్నర్ గా ఆదిలాబాద్ క్రీడాకారులు తమ ప్రతిభను కనపర్చినట్లు నిర్వాహకులు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. అదేవిధంగా బాలికల విభాగంలో రన్నర్ గా నిజామాబాద్ బాలికలు మొదటి స్థానం సాధించగా విన్నర్ గా హైదరాబాద్ బాలికల జట్టు నిలిచిందని తెలిపారు. ఈ క్రీడా పోటీల్లో రన్నర్ విన్నర్ గా గెలుపొందిన పురుషులు బాలికల జట్టు కెప్టెన్ లతోపాటు క్రీడాకారులకు ప్రధమ ధృతీయ బహుమతులను వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు , సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సెపక్తక్రా క్రీడా పోటీల నిర్వాహకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రశాంతంగా పోటీలు ముగిశాయి. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వరరావు తో పాటు సిఐ కృష్ణ, జిల్లా యూత్ స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, నరేందర్ రెడ్డి ,రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ భాస్కర్ గౌడ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యాపర్ల రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నారాయణరెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు రాహుల్, వెంకట్రాం రెడ్డి, దొంత అశోక్ శెట్టి, తో పాటు క్రీడాకారులు ప్రేక్షకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# ఆర్గానిక్ పంటలతోనే ఆరోగ్యమైన తెలంగాణ సాధ్యం








**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 22.. గద్వాల్ పట్టణ కేంద్రంలో బ్రహ్మకుమారీస్ ఆశ్రమం లో మంజుల గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఆర్గానిక్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గారు పాల్గొన్నారు.చిన్నారెడ్డి గారు మాట్లాడుతూ . పూర్వకాలం మనుషులు జంతువుల పచ్చి మాంసం తింటూ బ్రతికే వాళ్ళు కొంతకాలం తర్వాత మాంసాన్ని కాల్చి తినడం కొంతకాలం తర్వాత వండి తినడం నేర్చుకున్నారు అని అన్నారు.

. పూర్వం వ్యవసాయం చేస్తే రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు, గేదెలు అధికంగా ఉండడంతో వాటి పేడను వ్యవసాయం పొలంలో చల్లి ఆర్గానిక్ వ్యవసాయం చేసే వారిని అన్నారు.. నేటి కాలంలో రైతుల ఇంటిదగ్గర ఆవులు, ఎద్దులు ,గేదెలు కనిపించకుండా తగ్గాయి కాబట్టి జంతువుల పేడ లేకపోవడంతో రసాయనాలు వాడి పంటలు పండిస్తున్నారు అని అన్నారు. ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి భూపేష్ బఘెల్ గారు ఆ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మహిళా సంఘాల సహకారంతో ఆవుల పేడ ప్రభుత్వమే కొని ఆ రాష్ట్ర రైతులకు సబ్సిడీ కి అందించి ఆర్గానిక్ వ్యవసాయనికి సహకరించేది అని అన్నారు.. భారతదేశ జనాభా గణనీయంగా పెరగడంతో జనాభాకు సరిపడు ఆహారాన్ని అందించేందుకు కొత్త రకపు వంగడాలను దిగుమతి చేసుకొని ఆహార ఉత్పతులు పెంచుకున్నామని అన్నారు. . కొత్త రకపు పొంగడాలు అధిక రసాయనిక ఎరువుల వాడకతో అధిక దిగుబడి నిచ్చే రైతుకు లాభం చేకూరేలా ఉండడంతో రైతులు ఎక్కువగా కొత్త వంగడాలకు అలవాటు పడ్డారని అన్నారు.

. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతు పక్షపాతిగా పనిచేసేందని, రైతులకు ఉచిత కరెంటు, రుణమాఫీ, వ్యవసాయ పనిముట్ల పై సబ్సిడీలు ఇచ్చి ఆదుకున్నదని అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రైతు పక్ష పతి కావున ఆయన వర్ధంతి సందర్భంగా ఉత్తమ రైతుకు అవార్డు పిచ్చి గౌరవించాలని సంకల్పంతో పాలేకర్ రైతు సేంద్రియ వ్యవసాయం ద్వారా వ్యవసాయం చేస్తూ దేశంలోనే ఉత్తమ అవార్డులు అందుకుంటున్న విషయం తెలుసుకొని పాలేకర్ కు రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు నగదు, ప్రశంస పత్రం అందజేసి సత్కరించిందని తెలిపారు.

. సేంద్రియ వ్యవసాయం చేయడానికి ముఖ్యంగా పాడి పరిశ్రమ ముఖ్యమని అన్నారు. ఆర్గానిక్ వ్యవసాయం చేయడానికి రైతులు మొగ్గు చూపి వ్యవసాయం చేస్తేరోగాలు తగ్గి, ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.. సేంద్రియ వ్యవసాయం చేస్తున్న రైతులను శాలువతో సన్మానించారు.కార్యక్రమంలో జ్ఞానేశ్వర్ రెడ్డి, అయ్యప్ రెడ్డి, అరుంధతి గారు, వనపర్తి మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, గద్వాల్ జిల్లా %చీూఖ×% అధ్యక్షుడు వెంకటేష్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

## పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



తొలి సమయం, ఇల్లందు.సెప్టెంబర్, 22.సెప్టెంబర్ 25 - 26 వ తేదీ లలో సూర్యాపేటజిల్లా కోదాడలో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలనీ కోరుతూ ఇల్లందు మండలం లోని పోలారం, బద్రు తండా లో కరపత్రం ఆవిష్కరణ చేసారు.

బద్రుతండ పి వై ఎల్ అధ్యక్షుడు శ్రీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో పి వై ఎల్ బద్రు తండా కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ దేశం లో రోజు రోజుకు నిరుద్యోగ సమస్య లు పెరుగుతున్న ప్రభుత్వం పట్టించుకువడం లేదని, నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశం కల్పించడం లో ప్రభుత్వం విఫలం అయింది అని, కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగసంస్థ లని ప్రైవేట్ పరం చేస్తూ రిజర్వేషన్ లేకుండా చేస్తుందని, ఒక సంవత్సర%శీ% లోనే 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న మోడీ ఎందుకు ఇవ్వలేదో యువత కు సమాధానం చెప్పాలని, 10 సంవత్సరాలుగా జి ఎస్ టి పేరుతో ప్రజల సంపద ను పన్నుల పేరుతో దోచుకొని నేడు జి ఎస్ టి తగ్గించి సంబరాలు చేస్తున్నాడని, దేశంలో ఆదాయ అసమానతలు పెరిగిపోతున్నాయని, ధనవంతుల ఆదాయలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, అదే సమయం లో పేదవాడి ఆదాయం ఎందుకు పెరగలేదో బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని, దేశం లో మైనారిటీ, దళిత, గిరిజన ప్రజలపైన దాడులు జరుగుతున్నాయని, మణిపూర్ లో మానవ హననం జరిగిన మోడీ ఎందుకు మౌనం ఎందుకు వహించాడో దేశా ప్రజలు అర్థం చేసుకోవలని.

రాష్ట్ర%శీ% లో విచ్చల విడిగా డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలకి అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకుంటున్న ప్రభుత్వం నిర్లక్ష్యం గా వ్యవహారిస్తుందని, డ్రగ్స్ ని నివారించాలని ప్రభుత్వం ని డిమాండ్ చేసారు.

ఈ నెల 25- 26 నా సూర్యాపేట జిల్లా కోదాడ లో ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల ను జయప్రదం చేయాలనీ యువత ని కోరారు.

ఈ కార్యక్రమం లో శ్రీను,పాప, దంజు, సురేష్, బిచ్చు, వీరు, సాయికుమార్, బుచ్చు, తదితరులు పాల్గొన్నారు.

## పండితాపురం లో శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



తొలి సమయం, కామేపల్లిసెప్టెంబర్, 22. మండలంలో ఘనంగా దేవి నవరాత్రిఉత్సవాలు ప్రారంభమయ్యాయి. గ్రామంలో మహిళలు ఉయ్యాల పాటలతో మారుమోగాయి. రంగురంగుల పూలను పేర్చి రాగయుక్తమైన పాటలకు లయబద్ధంగా తాళం వేస్తూ మహిళలు ఆడి పాడారు ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పండుగ అంటే అందరికీ ముందుగా గుర్తు వచ్చేది పూలు. ఎందుకంటే బతుకమ్మ కోసం తీరొక్క పూలు తీసుకొచ్చి, అందంగా బతుకమ్మను పేరుస్తుంటారు. అయితే బతుకమ్మ పేర్చే టప్పుడు తప్పనిసరిగా కొన్నిరకాల పూలు మాత్రం ఉంటాయి.అందులో తంగేడు పువ్వు, గునుగు పువ్వు, సీతమ్మవారి పువ్వు ఈ మూడు లేకుండా చాలా వరకు బతుకమ్మను పేర్చరు. అయితే వీటిలో గునుగు పువ్వు మాత్రం కంపల్సరీ ఉంటుంది. ఈ పువ్వుతో బతకమ్మను పేర్చడం వలన బతుకమ్మ అందంగా రావడమే కాకుండా, చూడటానికి కూడా చాలా బాగా కనిపిస్తుంది అని తెలియజేశారుఅమ్మవారికి నైవేద్యంగాపిత్రృ పక్షం మహాలయ అమావాస్య రోజున బతుకమ్మ మొదటి రోజు వేడుక జరుపుకుంటారు. ఈ రోజున చాలా మంది తమ పెద్దలను, పూర్వీకులను గుర్తు చేసుకుంటూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించి, ఆ తర్వాత భోజనం చేసి బతుకమ్మను తయారు చేస్తారు. ఈ బతుకమ్మ రోజున గౌరీ దేవి కి సమర్పించే నైవేద్యం ప్రత్యేకంగా తయారు చేస్తారు. ఈ నైవేద్యంలో నువ్వులు, బియ్యం పిండి, నూకలు కలిపి, తులసి ఆకులు, వక్కలు వంటివి నైవేద్యంగా గౌరీ దేవి అమ్మవారికి సమర్పిస్తారు. బతుకమ్మ ఆటపాటలు పూర్తయిన తర్వాత ఆ ప్రసాదాన్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు.బానోతు శ్రీను. భూక్య నాగేంద్రబాబు. తురక రవి. డేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్. బానోతు అచ్చమ్మ. గొడుగురమేష్. బి వీర నాగులు బానోతు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల్లో పాఠశాలలో బోధన చేస్తే కఠిన చర్యలు

## ఎన్ ఎస్ యు ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్



తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెంసెప్టెంబర్, 22.తెలంగాణ ప్రభుత్వం దసరా ఉత్సవాలలో భాగంగా ఈనెల 21 నుండి అక్టోబర్ 3వ తారీకు వరకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో కొన్ని పాఠశాలలు అక్రమంగా పిల్లలను నిర్బంధించి మరి బోధనలు చేస్తున్న విషయమై తెలుసుకొని పాఠశాలలకు వెళ్లి యాజమాన్యం వారితో చర్చించి వారిని ఇంటికి పంపించడం జరిగింది.పిల్లలకు ఇచ్చినటువంటి సెలవలలో పాఠశాల యజమాన్యం వారు భోధన చేస్తే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఆ స్కూలుపై చర్యలు తీసుకునే విధంగా ఎన్ ఎస్ యు ఐ కార్యాచరణ చేపడుతుందని సురేష్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ యు ఐ నాయకులు ఉర్సు శివ, కాటి సందీప్, తరుణ్ సింగ్, షేక్ షామీర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

### లోట్టపిట్ట గండి నుండి మొదలైన ఆదివాసీ

# "ధర్మయుద్ధ జన చైతన్య జూడోయాత్ర"

**"ఈనెల 28వ తారీకు న లంబాడాలను ఎస్సీ జాబితా నుండి తొలగించాలని ఎజెండాతో తలపెట్టిన చలో భద్రాచలం కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో భాగంగా,సెప్టెంబర్ 22 ధర్మ యుద్ధ జనచైతన్య జోడో యాత్ర పస్రా బీర మయ్య గుడి నుండి ప్రారంభం అయ్యింది జాక్ చైర్మెన్ చుంచు రామకృష్ణ కు అడుగు అడుగున ఆదివాసీ జనం స్వాగతాలు పలికారు, తర్వాత ఏటూరు నాగారం లోని కుమురం భీం దాదాకు విగ్రహానికి నివాళులర్పించి దీవెనలు తీసుకున్నారు ఆ తర్వాత జోడో యాత్ర యువ నాయకుడు ఇండ్ల సమయ బృందం స్వాగతం పలుకగా వాజేడు చేరుకొని చలో భద్రా చలం బహిరంగ సభ కబురును పిసా చట్టం మొబిలైజేషన్ టీంకు అందజేశారు. చీకుపెల్లి గొంది వారివేల్పు ముయ్యాలమ్మ కు ధర్మ యుద్ధ బహిరంగ సభ కబురు అందజేశారు"**













- **సెప్టెంబర్ 28 చలో భద్రాచలం భాగంగా విజయ వంతంగా అశ్వరావుపేట సన్నాహకసభ, మహార్యాలీ**
- **భారీ ర్యాలీలో వివిధరాష్ట్రాల కు చెందిన ఆదివాసీ పరిశోధక విద్యార్థి బృందాలు**
- **రాజకీయాలకు అతీతంగా జాతి ఆస్తిత్వమే ధ్యేయంగా, లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించడమే జెండా ఎజెండగా 5వ షెడ్యూల్ లో కధం తొక్కిన ఆదివాసి జనరాసులు,**
- **రేలా పాటలు, కొమ్ము నృత్యాలు,డోలి తుడుం మోతలు, చెంచు, కొండరెడ్ల, విభిన్న ఆదివాసీ సాంస్కృతిక, కళారూపాలతో దద్దరిల్లిన ఐదవ షెడ్యూల్ ప్రాంతం..**

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం/ అశ్వరావుపేట / పస్రా ఏటూర్ నాగారం / వాజేడు సెప్టెంబర్ 22:**సెప్టెంబర్ 21 ఆదివారం అశ్వరావు పేటలో ఆత్మ గౌరవసభ, జన చైతన్య జోడోయాత్ర, ర్యాలీ... భద్రాచలం సెప్టెంబర్ 28 చలో బహిరంగ సభ విజయవంతం చేయ్యాలి అనే పిలుపులో భాగంగాఅశ్వరావుపేట లో సన్నాహక సభ ప్రభంజనం అయ్యింది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి జాక్ చైర్మన్ చుంచు రామకృష్ణ మాట్లాడుతూ..సోయం గంగులు పోరాట గడ్డలో మలిదశ పోరాటం మొదలైందని అన్నారు, ఆ యోధుడి తిరుగుబాటు ఉద్యమం, పరిపూర్ణ మైన స్థాయి కి చేరుకున్నది అన్నారు. లంబాడీల పై ఆదివాసీలు విజయం సాధించే సమయం ఆసన్నం అయ్యింది అన్నారు. 9 తెగల ఆదివాసీల జెండా ఎజెండా ఒక్కటేనని ఎస్టీ జాబితా నుండి లంబాడాలను తొలిగించడమే ధ్యేయం అన్నారు. లంబాడాలపై మనం చేసే ఉద్యమానికి సబ్బండ వర్గాల సహకారం ప్రత్యక్షంగాను పరోక్షంగానూ ఉన్నదని ధీమా వ్యక్తం చేశారు.తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. 5వ షెడ్యూల్లో మూల ఆదివాసీలకు అందవలసిన విద్య, ఉద్యోగ, రాజకీయ అవకాశాలు లంబాడాలు ఎగరేసుకొని పోవడాన్ని 49 సంవత్సరాల నుంచి అనుభవిస్తున్నామని అన్నారు నీట్ ఎయిమ్స్, ఐఐటీ ఎంసెట్, గ్రూప్ ఒన్ చివరకు, అటెండర్, అంగన్ వాడీ, హెల్త్ వర్కర్స్ కూడా మిగులనియ్య కుండా నిండిపోతున్నారు అని నిప్పులు చెరిగారు, హెూమ్ గార్డ్ నుండి ఎస్పీ వరకు వాళ్లే ఉంటున్నారు అన్నారు, జరిగే ప్రతి కుంభకోణాలు, సైబర్నేరాలు, ఆర్థిక నేరాల్లో వాళ్ళే ఉంటున్నారు. అన్నారు, రాజకీయాలు, పోలీస్ లు అధికారులు అంతా వాళ్లే కావడం వలన ఐదవ షెడ్యూల్ ఆదివాసి ప్రజలు అడ్డంగా దోపిడీకి గురవుతున్నారని అన్నారు, ఆదివశీలకే కాకుండా, బహుజన సామాజిక వర్గాలపట్ల కూడా ఇన్ బ్యాలెన్స్ అవుతున్నారని, అలా ఇక జరగకుండా ఆదివసీలు ఎదురు తిరిగి ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అశ్వరావుపేట మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. 10,000మంది ఆదివాసీలు, విద్యార్థులు ఉద్యోగులు, మహిళలు హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో ఆదివాసి జాక్ అనుబంధంగా ఉన్న అన్ని శాఖల చైర్మన్లు స్టీరింగ్ కమిటీ మెంబర్స్, మరియు మహిళా శక్తి విభగాలు పాల్గొన్నాయి. ఆదివాసి 9 తెగల వివిధ కళారూపాలకు, కొమ్మునృత్యము డోలి, తుడుము, చెంచులు, కొండరెడ్ల వేషధారణలు, విల్లంబులు మొదలుగు కళారూపాలతో ఆదివాసీ ధర్మ యుద్ధ ఆత్మగౌరవ సభలు ర్యాలీలు జోడో యాత్ర లో అత్యంత ఆకర్షణీయంగా ఆసక్తి రేకెత్తించాయి

### సుజాతనగర్ బొడ్రాయి సెంటర్ వద్ద

# ప్రారంభమైన అమ్మవారి ఉత్సవాలు..



తొలిసమయం న్యూస్ సెప్టెంబర్:22:మండల కేంద్రంలోని బొడ్రాయి సెంటర్ ప్రక్కన అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ దేవి ఉత్సవాలలో కార్యక్రమాలలో భాగంగా ప్రతి రోజు అమ్మవారి పదకొండు రోజులు పదకొండు రూపాలలో అమ్మవారి అలంకారాలు ఏర్పాటు చేస్తామని, అలాగే అమ్మవారి మండపం వద్ద ఉదయం సాయంత్రం కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు అమ్మవారి మండపం ప్రాంగణం ముందు బతుకమ్మ సంబరాలు ఆటపాటల తోటి ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు, అలాగే భవాని మాలలు వేసిన స్వాములు అమ్మవారి కార్యక్రమాల్లో పాల్గొంటూ అమ్మ కృపాకటాక్షాల ను పొందుతున్నారని ఈ సందర్భంగా కమిటీ వారు వారు అన్నారు.

## (పి ఓ డబ్ల్యు)రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

### -పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ



తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 22.2025అక్టోబర్11,12 తేదీలలో నల్గొండ జిల్లా బొట్టుగూడ లో జరుగు ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు)రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లెందు సిపిఐ(ఎమ్-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పి ఓ డబ్ల్యు జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పి ఓ డబ్ల్యు గత 50 సంవత్సరాలుగా అనేక సమస్యలపై పోరాడుతుందని అన్నారు.కుటుంబ హింస,బహిరంగ ప్రదేశాలలో,పని స్థలాలలో హింసకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.పాలకుల అండదండలతో బలపడుతున్న పితృస్వామిక భావజాలం తిరిగి వేళ్లానుకుంటున్న సనాతన ధర్మం పేరుతో మత చాందాసవాదం కుటుంబాలపై,మహిళలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.పసిపిల్లలపై జరుగుతున్న అత్యాచారాలు,హత్యలు, అఘాయిత్యాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సాధించుకున్న ఫోక్సో, పోష్,డివి,490/ఏ వంటి చట్టాలు అమలు చేయడంలో పాలకులు విఫలమయ్యారని ఆమె విమర్శించారు.సమానపనికి సమాన వేతనం చెల్లించకుండా మహిళలను చీప్ లేబర్ గా ఉపయోగించుకుంటున్నారని ఆమె అన్నారు.మద్యం అమ్మకపోతే సంక్షేమ పథకాలు అమలు చేయలేమని ప్రభుత్వాలు నిస్సిగ్గుగా మాట్లాడుతున్నాయని ఆమె ఘాటుగా మర్శించారు.30 నుండి35 సంవత్సరాల వయసులో అనేకమంది మహిళలు వితంతువులుగా మారడానికి,కుటుంబ కలహాలకు మద్యమే కారణమని సర్వేలు చెబుతున్నాయని గుర్తు చేశారు. అక్టోబర్11,12తేదీలలో జరిగే ఈ క్లాసులలో నల్గొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి గారు ప్రారంభోపన్యాసం చేస్తారని,వివిధ అంశాలపై పి ఓ డబ్ల్యు జాతీయ నాయకులు వి.సంధ్య,జి.ఝాన్సీ,రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జి. అనసూయ,అందె మంగ హాజరై బోధిస్తారని అన్నారు.పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆదిలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కల్తీ సుభద్ర నాయకులు మోకాళ్ళ సుగుణ, వాంకుడోత్ సరోజిని, సున్నం భూలక్ష్మి, రాపర్తి లక్ష్మి,పూణేం మంగ,సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూరు పెద్ద చెరువు మత్తడి పోయడంతో గంగమ్మ తల్లికి పూజలో నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు



తొలి సమయంతో తొర్రూరు సెప్టెంబర్ 22 తొర్రూరులో నిన్న రాత్రి ఆదివారం కురిసిన భారీ వర్షంతో తొర్రూర్ పెద్ద చెరువు మత్తడి పోయడంతో, చెరువు నిండుకుండను తలపిస్తోంది. గత సంవత్సరం నుండి ఎండిపోయిన చెరువు ఇప్పుడు ఉప్పొంగిపోతుండటంతో రైతులు ఆనందోత్సాహాలతో మత్తడి వద్దకు చేరుకొని సంబరాలు చేసుకున్నారు. గంగమ్మ తల్లికి పసుపు కుంకుమ పువ్వులు చీర చాట సమర్పించి బిఆర్ఎస్ నాయకులు

ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ కర్నే సోమయ్య మాట్లాడుతూలి "బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎస్.ఆర్.ఎస్.పి. కాలువ ద్వారా వర్షాలకు సంబంధం లేకుండా చెరువు నిండేది. కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రైతులు వర్షం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పైగా రైతులు ఎరువులు, యురియా సదుపాయాలు దొరక్క రైతులు ఇబ్బంది పడుతున్నారు." అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ భారీ వర్షంతో తొర్రూర్ మండలంలోని చెరువులన్నీ ఉప్పొంగే పరిస్థితి రావడంతో, రైతాంగం హర్షం వ్యక్తం చేస్తోంది. ఈ కార్యక్రమంలో

తొర్రూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ, మండల ప్రధాన కార్యదర్శులు కుర్ర శ్రీనివాస్, ప్రమోద్, బిఆర్ఎస్ నాయకులు జై సింగ్, కర్నె నాగరాజు,పేర్ల జంపన్న, రాయశెట్టి వెంకన్న, ఆశయ్య,ఉపేందర్, రాము, ఐలయ్య, మహిళా నాయకురాలు సమ్మక్క తదితరులు పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకోవాలి

### జంతు శాస్త్ర అధ్యాపకుడు పెద్దూరి వెంకటేశ్వర్లు



తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 22 సీజనల్ గా సంభవించే వ్యాధుల పట్ల అవగాహన పెంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల జంతు శాస్త్ర అధ్యాపకుడు పెద్దూరి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం నాడు రామన్నగూడెంలో నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 3వ రోజున సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడారు. ఉదయం 6:30 నుండి 7:30 గంటల వరకు వాలంటీర్లు వ్యాయామం చేశారు. అనంతరం 9 నుండి 11:30 గంటల వరకు గ్రామంలోని ప్రధాన వీధుల వెంబడి మరియు బతుకమ్మ ఘాట్ వద్ద ఉన్న పిచ్చి మొక్కలను, ముళ్ళముక్కలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

అనంతరం జరిగిన సమావేశంలో జంతు శాస్త్ర అధ్యాపకుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీరు నిల్వ ఉండడం వల్ల మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, బోదకాలు వంటి వ్యాధులను కలగజేసే దోమలు పెరుగుతాయని కావున నీటి నిల్వలను లేకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పరచడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని కోరారు. వాలంటీర్లు సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచుకొని ప్రజల్లో అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఐశ్వర్య, నవ్య, సంగీత, యమున, అఖిల, పవన్, అఖిల్, చరణ్, నవీన్, విశాల్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ తోనే నిర్మించాలి:

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 22స్థానిక పెట్రోల్ బంక్ బిల్డింగ్ అడ్డా పై బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ మండల అధ్యక్షులు తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ను నిర్వీర్యం చేసేందుకు నడుం బిగించిందనీ అందుకే జీ ఓ 12ను తెచ్చి వెల్ఫర్ బోర్డు లో క్లైముల కొరకు ప్రైవేటు ఇన్స్యూరెన్స్ లకు అప్పగించి346కోట్లు ఇచ్చిందని ప్రభుత్వమే ఇన్స్యూరెన్స్ ను నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు



ఇచ్చిన346కోట్లు తిరిగి వెల్ఫర్ బోర్డు లో జమ చేయాలని,సి ఎస్ సి సంస్థ ద్వారా నిర్వహించే హెల్త్ టెస్టు లను రద్దు చేయాలని కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, వెల్ఫేర్ బోర్డు పెండింగ్ క్లైములకు వెంటనే నిధులు విడుదల చేయాలని, జీ ఓ 12 ను సవరించి వెల్ఫర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని, వెల్ఫేర్ బోర్డు నిధులు దుర్వినియోగం పై సమగ్ర విచారణ జరపాలని, వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో మహమూద్ సత్యనారాయణ కోరి,ఎడ్ల రమేష్, యాకుబ్ పాషా,సాయిలు, అడ్డా కార్మికులు పాల్గొన్నారు.

## బతుకమ్మ కోసం వార్డులో లైటింగ్ మరియు పారిశుద్ధ్యం, కోతులు, వీధి కుక్కల బెడద నివారణచేయాలని మున్సిపల్ కమిషనర్ కి వినతి.

### తెలుగుదేశం పార్టీ నాయకులు.

తొలి సమయం, ఇల్లందుసెప్టెంబర్, 22.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ,ఇల్లందు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలమాలు బాలకృష్ణ,దేశవత్ శ్రీహరి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతూ పట్టణంలో ఎటు చుసిన ఉదయం కోతులు, రాత్రి పూట వీధి కుక్కలతో పట్టణ ప్రజలు తవ్ర ఇబ్బందులకు పడుతున్నారాని, కోతులు విపరీతంగా ఇళ్లలోకి వచ్చేసి ప్రజల పై దాడులు చేస్తున్నాయి అని ముఖ్యంగా మహిళాలు ఇంట్లో మరియు ఇంటి బయట వారి పనులు చేసుకోలేని పరిస్థితి ఉంది కోతులు వారి పై యాగపడి దాడి చేస్తున్నాయి అలాగే కుక్కలు ఇంట్లోకి వచ్చేసి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి విధుల్లో ఎటు చుసిన 15,20 వీధి కుక్కలు ఉంటున్నాయి అని, కుక్కల లాల జలం వల్ల రబిస్ వ్యధి వచ్చే ప్రమాదం ఉంది పై గా వీధి కుక్కలు చాలా



చోట్ల చిన్న పిల్లల పై దాడి చేస్తున్నా సంఘటన మనం చూస్తున్నాం వీధి కుక్కలు రోడ్డుల పై వచ్చేసి పాదాచారులను కూడా దాడి చేస్తున్నాయి కావున వీధి కుక్కలు, కూతుల బెండదా నుండి ప్రజలకు విముక్తిని ఇవ్వాలి అని కోరుకుంటున్నాము లేదంటే తర్వాత జరిగే వాటికీ పూర్తి భాద్యత ప్రభుత్వం తీసుకోవాలి అని ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నుండి తమరిని డిమాండ్ చేస్తున్నాం అని వారు అన్నారు అలాగే పట్టణంలోని ఆడపడుచులు ఆడుతున్న బతుకమ్మ స్థలాలలో ఇల్లందు మున్సిపాలిటీ నుండి లైట్లు ఏర్పాటు చేయాలి అలాగే సానిటేషన్ చేసి వారికి సహకరించాల్సిందిగా తమరిని కోరుకుంటున్నాం పై విషయల పై మున్సిపల్ కమిషనర్ వర్షం పడటంతో సంతోషం కొంత ఆలస్యం దాని వర్షాలు తగ్గగానే పూర్తి స్థాయి సానిటేషన్ నిర్వహిస్తామని అలాగే కోతులు త్వరలో పాడుతాం అని కుక్కల కోసం ఇంజక్షన్ వేయిస్తున్నామని ఆ సమస్యను కూడా తీరుస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు సానుకూలంగా స్పందించిన కమిషనర్ గారికి తెలుగుదేశం పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మైఫా బాలరాజ్,కారు నర్సన్న,బాబు, కందిరవి, గోగేలా రాజేష్ పొదిలా శ్యామ్,టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మాటేలా రత్నాకర్, దేవరకొండ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణానిక నోచుకోని అత్యంత పేదల ఇండ్లను

# కలెక్టర్ దత్తత తీసుకోవాలి..



### జంపాల విశ్వ

### న్యాయవాది

తొలి సమయం మహబూబాబాద్ సెప్టెంబర్ 22: ఇందిరమ్మ ఇంటి



పథకం పునాది ఆలోచకు ప్రాముఖ్యత ఇవ్వాలి అని, పథకం ఏ దృక్పథం కోసం ఏర్పడింది అనేది దృష్టిలో ఉంచుకొని పేదల ఇంటి కల సాకారం చెయ్యాలని అడ్వకేట్ జంపాల విశ్వ జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.. ఎండకు ఎండి, వానకు తడిసి, చలిలో వణుకుతూ బ్రతుకుతున్న అభాగ్యులు గ్రామాల్లో ఇప్పటికి ఉన్నారు అనడంలో అతిషయోక్తి లేదుఅన్నారు ,ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయిన వాళ్ళు చక చక కట్టుకునే వాళ్ళు ఉంటారు, అప్పు సప్పు చేసి యాతన పడుతూ ఇల్లు కట్టుకునే వారు కూడా ఉంటారు, అసలు రెక్కడితే డొక్కాడని అబాగ్యులు కూడా గ్రామాల్లో ఇప్పటికి ఉన్నారు, వైట్ రేషన్ కార్డు ఉన్నోళ్లు అందరు పేదోళ్లుగా పరుగనింప బడుతారు. అనేది అందరికి తెలిసినా, వాస్తవ అవాస్థవాలతో ప్రమేయం లేకుండా అందరు ఒప్పుకొని తీరల్సిందే, కానీ కటిక దారిద్ర రేఖకు దిగువన ఉన్న పేదోళ్లను కలెక్టర్ పరిగణ లోకి తీసుకొని పేదోళ్ల ఇంటి కలను సాకారం చెయ్యాలంటు కలెక్టర్ ను కోరుతున్నారు. అడ్వకేట్ జంపాల విశ్వ...తెలిపిన వివరాల ప్రకారం..అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా గార్ల మండల కేంద్రంలోని పుట్ట కోట బజారులో అత్యంత పేదరికంలో ఉన్న మస్న ప్రసాద్ చెందిన ఇందిరమ్మ ఇల్లు ఆగిపోయిందని ఆరోపించారు,4నెలల కిందట ప్రసాద్ కు మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయింది అన్నారు.కాని అది ఆగిపోయింది అన్నారు ముందస్తు పెట్టుబడి పెట్టి ఇల్లు నిర్మించుకోవడానికి అతనికి ఆర్థిక స్తోమత లేదని అన్నారు, గృహ నిర్మాణ కాంట్రాక్టర్ల సహకారం లేకపోవడంతో ముగ్గుపోసి వదిలేశారు అన్నారు. ప్రస్తుతం ప్రసాదుకు ఇల్లు లేక నాలుగు రేకులు వేసుకొని చుట్టూ నేరాలు కట్టుకొని అత్యంత దారుణంగా నివసిస్తున్నాడని అన్నారు. మస్న ప్రసాద్ ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉద్యోగం లేక కులవృత్తి అయిన మేదర పనులు చేసుకుంటూ జీవిస్తున్నాడు అన్నారు, ప్రసాద్ కుటుంబానికి అత్యంత దయనీయమైన పరిస్థితి అన్నారు మండల స్థాయి అధికారులను కలిసి స్వయంగా విన్నవించినప్పటికీ ఫలితం లేకపోయింది అన్నారు. మస్నా ప్రసాద్కు మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని చేపట్టి పూర్తిచేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు..

## పిండివంటలు, బేకరి వ్యాపారం చేస్తాం అనుమతి ఇవ్వండి

### 14వ వార్డు డ్వాక్రా మహిళల విజ్ఞప్తి

తొలిసమయం కొత్తగూడెం, సెప్టెంబర్ 22 : మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు డ్వాక్రా మహిళలు మున్సిపాలిటీ కార్యాలయం ముందు పిండివంటలు, బేకరి కోసం కంటేనర్ పెట్టుకునేందుకు తమకు అవకాశం ఇప్పించవలసినదిగా మున్సిపల్ కమీషనర్ కు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు మాట్లాడుతూ గతంలో మున్సిపల్ కమీషనర్, చైర్మన్, కౌన్సిలర్స్ ను కార్యాలయం ముందు కంటేనర్ ఏర్పాటుకు అనుమతి కోరగా రోడ్డు డ్రైన్స్, కాల్వలు మరమత్తులు ఉన్నాయని కొంత వేచి ఉండాలన్నారని



తెలిపారు. కానీ ఇప్పుడు ఆ స్థలంలో వేరే వారు కంటేనర్ పెట్టారని, కంటేనర్ పెట్టిన వారిని అడిగితే కార్పొరేషన్ అధికారులు తనకు పర్మిషన్ ఇచ్చారని అనడంతో, తాము కార్యాలయంలో అడుగగా అతనికి పర్మిషన్ ఇవ్వలేదని, అక్కడి నుండి అతనిని తొలగిస్తామని తెలిపినప్పటికి ఇప్పటికి అతను అక్కడే కొనసాగుతున్నారని, కార్పొరేషన్ కార్యాలయం ముందు పిండివంటలు, బేకరి కోసం కంటేనర్ ఏర్పాటు చేసుకున్నామని తమకు అనుమతి ఇప్పించవలసినదిగా ఆవేదన వ్యక్తం చేశారు.

**14వార్డు మహిళలకు న్యాయం జరిగేనా !!??**

ఓ వైపు ఇందిరమ్మ రాజ్యంలో మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి తో సహా కేబినెట్ మంత్రులు, రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు స్పష్టంగా ప్రకటనలు చేస్తుంటే కొత్తగూడెం కార్పొరేషన్ అధికారులు మాత్రం కనీసం మహిళల వినతిపత్రం తీసుకునేందుకు కూడ సుముఖత చూపకపోగ వారి ఆవేదన వినేందుకు సిద్ధంగా లేకపోవడం గమనార్హం

## దేవి నవరాత్రి పూజలలో పాల్గొన్న సింగిరెడ్డి.వాసంతి



తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 22 : విజయదశమి సందర్భంగా నిర్వహించే దేవి శరన్నవ పూజలు ఈరోజు 31వ వార్డులోని కెడిఆర్. పార్క్, శివాలయం, హనుమాన్ 29 వార్డు ఆర్టీసీ కాలనీ, న్యూ టౌన్ కాలనీ పార్కులో యువత నిర్వహించిన పూజలలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి బాలాత్రిపుర సుందరిగా అవతరించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి వాసంతి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని అదేవిధంగా మన సంస్కృతి,



సంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ వేడుకలు ఐకమత్యంతో నిర్వహించుకోవాలని సూచించారు. నిర్వాహకులు షేక్ జహంగీర్ ఆధ్వర్యములో సాదరంగా ఆహ్వానించి సన్మానించారు. వీరి వెంట నందిమల్ల అశోక్, మాజీ కౌన్సిలర్ భారతి, ప్రేమ్ నాథ్ రెడ్డి, చిట్యాల రాము, మంద రాము, అనిపటి రాము, అలిమ్, సాయి కుమార్, సాయిలీలా, లలితమ్మ నిర్వాహకులు కార్తీక్, అరవింద్, ఆనంద్, భరత్, ఉదయ్, నవీన్, వివేక్ ఉన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
మంగళవారం 23 సెప్టెంబర్ 2025

# పండ్ల తోటల్లో చేపట్టవలసిన పనులు, సూచనలు..!

మామిడి పాదుల్లో కలుపు లేకుండా చేయాలి. ఆకు జల్లెడ గూడు కట్టు పురుగు కనిపిస్తే గూళ్ళను నాశనం చేసి క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. లేత ఆకులు తినే ఆకుతేలు, బూడిద రంగులో ఉండే ముక్కు పురుగు, లేత ఆకుల నుండి రసం పీల్చే తేనె మంచు పురుగు, ఆకులను కత్తిరించే పెంకు పురుగు, రెమ్మ తొలిచే పురుగు, ఆకు తొలిచే పురుగుల ఉధృతిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి. ఆకులపై వచ్చే ఆంత్రాక్నోస్ మచ్చలు, ఆకు అంచులను, చివరలను బూడిద రంగులోనికి మార్చే పెస్టలోషియా, ఆకులపై వచ్చే కుంకుమ రంగు మచ్చరోగం ఉధృతిని గమనించి అవసరమైతే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీ చొప్పున పిచికారి చేయాలి. ప్రధాన కొమ్మలపై నిద్రావస్థలో ఉన్న మొగ్గలు చిగురిస్తాయి. వీటిని తొలగించాలి.అరటి తోటలలో కలుపు లేకుండా జాగ్రత్తపడాలి. తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను ఎప్పటికప్పుడు కోసివేయాలి. ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే ప్రొపికొనజోల్ 0.1 శాతం లేదా టెబుకొనజోల్ ట్రైఫ్లోక్సీస్ట్రోబిన్ 1.4 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి రెండు మూడుసార్లు 25 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి. తెల్లచక్కెరకేళి రకానికి రెండవ దఫా ఎరువులు వేయాలి.నిమ్మలో ఎండుకొమ్మలను కత్తిరించి 1 శాతం బోర్డోమిశ్రమాన్ని పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని లేత ఆకులపై పిచికారి చేయాలి. మంగునల్లి నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేక 1 మి.లీ. ప్రోపార్గైట్ లేదా ఇథియాన్ ఏ 1 మి.లీ. లేదా ఫెన్జాక్విన్ ఏ 1 మి.లీ. లేదా స్పైరోమెసిఫిన్ ఏ 0.8 మి.లీ. గోలీకాయ దశలో ఒకసారి మరియు 20 రోజుల తరువాత రెండవ సారి పిచికారి చేయాలి. కాండం మొదల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. కందెన మచ్చ తెగులు (గ్రీజీ స్పాట్) నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.ామలో ఎండుతెగులు ఆశించిన చెట్లకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి కలిపిన మందు ద్రావణాన్ని చెట్టు మొదలు పాదుల్లో పోయాలి. పశువుల ఎరువుతోపాటు ఒక్కొక్క మొక్కకు 250 గ్రా. వేపపిండి-నులిపురుగుల గ్రుడ్లను ఆశించి నష్టపరిచే పాసిలోమైసెస్ లిలేసినస్ శిలీంద్రము 25 గ్రా. లేదా కార్బోఫ్యూరాన్ గుళికలు 60 గ్రా. వేయాలి.సపోటాకు అవసరాన్ని బట్టి నీటి తడులు ఇవ్వాలి. పూత మొదలయ్యేటప్పుడు మొగ్గ తొలుచు పురుగు నివారణకు వేపగింజల కషాయం 5% లేదా వేపనూనె (0.15%) 5 మి.లీ./లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నపుడు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి చిగుర్ల దశలో పురుగు మందులను మార్చి పిచికారీ చేయాలి.దానిమ్మ తోటల్లో అంతరకృషి చేసి, చెట్ల పాదుల్లో త్రవ్వకం చేసి కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి. రేగులో కాయదొలుచు పురుగు నివారణకు పాలిట్రిన్ 1 మి.లీ. లేదా డెల్టామెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 2-3 దఫాలుగా బఠాణి గింజ సైజు నుండి 10 రోజుల వ్యవధిలో అవసరం మేరకు మందులను కాయ పక్వానికి రావటం మొదలయ్యే ముందు వరకు పిచికారి చేయాలి.

బొప్పాయిలో సూక్ష్మధాతులోప నివారణకు 2.5 గ్రా. జింక్ సల్ఫేట్ మరియు 1 గ్రా. బోరాక్స్ లీటరు నీటికి కలిపి ఆకులపై పిచికారి చేయాలి. పండు ఈగ నివారణకు మిథ్కెల్ యూజినాల్ ఎరలను ఎకరానికి 4%--%5 చొప్పున అమర్చాలి.బొప్పాయిలో జూల్కై-ఆగష్టు నెలల్లో పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ఒక మొక్క నుండి సంవత్సరానికి 700-800 గ్రా. పపెయిన్ లభ్యమవుతుంది. పపెయిన్‌ను తీసిన కాయలను టూటీ ఫ్రూటీ తయారీకి ఉపయోగించవచ్చు.సీతాఫలంలో పిండినల్లి నివారణకు 1 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఆస్ట్రేలియన్ అక్షింతల పురుగులను (బదనికలు) తోటలలో వదలాలి. 50 గ్రా. ఫాలిడాల్ పొడి మందును చెట్టు పాదులో వేయాలి.ద్రాక్ష తోటలలో పక్షికన్ను మరియు బూడిద తెగలు కన్పించిన వెంటనే డైఫెన్‌కొనజోల్ 25% ఇ.సి.0.6 మి.లీ./లీ. గాని లేదా టెబుకొనజోల్ 25.9 యం/యం ఇ.సి.- 0.25 మి.లీ./లీ. లేదా క్రిసోక్సిమ్ మిథైల్ 44.3% ఎస్.సి.-.6 మి.లీ./లీ. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ 25%టెబుకొనజోల్ (50%) 75 డబ్ల్యు.పి.0.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఉసిరిలో తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.పనసలో కాయలను కోసిన తరువాత ఎండిన రెమ్మలను తీసివేసి కాండం మీద వెలుతురు పడే విధంగా కొమ్మలను కత్తిరించి మరల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును 3 గ్రా. చొప్పున పిచికారి చేసుకొని ఎరువులను వేసి తడిపెట్టాలి.

తోటపంటలు:జీడిమామిడి తోటలలో జూల్కై నెలలో కొమ్మ కత్తిరింపులు చేయనట్లయితే ఈ నెలలో చేసుకోవాలి. జూల్కై నెలలో ఎరువులు వేయడం కుదరని పక్షంలో ఈ నెలలో వేసుకోవాలి. వర్షాధార జీడి తోటలలో మొక్కకు వేయవలసిన మొత్తం మోతాదు ఎరువులను ఒకేసారి వేసుకోవాలి.కొబ్బరి చెట్టుపైభాగము శుభ్రం చేసుకోవాలి. అవసరమైనచో నీరు పెట్టవలెను. కొబ్బరిపై ఆశించు ఎర్రముక్కు పురుగు, మొవ్వ కుళ్ళు మరియు నల్లమచ్చ తెగులు ఉనికిని పరిశీలిస్తూ ఉండాలి. **ఎర్రముక్కు పురుగు యాజమాన్యము:** ఈ పురుగు ఆశించి చనిపోయిన మానులను సత్వరమే నరికి, చీల్చి తగులబెట్టాలి. ఎర్రముక్కు తల్లి పురుగులను గుంపుగా ఆకర్షించు కృత్రిమ ఎరను బక్కెట్లో ఉంచి, కొబ్బరి చెట్టు కాండమునకు 1 1/2 మీటర్ల ఎత్తులో అమర్చినచో, ఎర్రముక్కు తల్లి పురుగులు ఆకర్షితమయ్యి, బక్కెట్ లోపల గల విషాహారములో పడి చనిపోతాయి. సగం డొల్ల అయిన కాండములోని చెత్త, కుళ్ళు పదార్ధమును శుభ్రం చేసి, పుండుపై కోల్‌తార్ లేక జపాన్ బ్లాక్‌ను పూతగా పూయాలి. చెట్టు తొఱ్ఱను సిమెంట్, ఇసుక, కంకర రాళ్ళ మిశ్రమముతో పూడ్చినచో, చెట్టు బలంగా ఉండి, పెద్ద గాలులు వచ్చినపుడు పడకుండా ధృఢంగా ఉంటుంది.

**మొవ్వకుళ్ళు తెగులు యాజమాన్యం:** మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి. కాయకుళ్ళ సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు (3 గ్రా./లీ. నీటిలో కలిపి) పిచికారి చేయాలి.

**జీవనియంత్రణ పద్ధతి:** కొబ్బరి మొక్క మొవ్వభాగంలో సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ టాల్క్ పొడిని వేయాలి. మొక్క వయస్సును బట్టి సంవత్సరం లోపు మొక్కకు 5 గ్రా. ఒక సంవత్సరం మొక్కకు 10 గ్రా. అదే విధముగా 2,3,4,5 మరియు 5 సంవత్సరముల కంటే ఎక్కువ వయసు గల మొక్కలకు 75,100,150,200 గ్రా. సుడోమోనాస్ టాల్క్ పొడిని వేయాలి. కాయకుళ్ళ సోకిన గెలను తొలగించి, ఇతర గెలలు, మొవ్వభాగం తడిచేలా సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్ కల్చర్ ద్రావణాన్ని పిచికారి చేయాలి. నల్లమచ్చ తెగులు యాజమాన్యం: కొబ్బరి కాండముపై ఎటువంటి గాయము కలిగించరాదు. ఈ తెగులు లక్షణాలు కాండముపై కనిపించిన వెంటనే, ఆ భాగముపై ట్రైకోడెర్మా విరిడి శిలీంధ్రపు పొడిని పేస్ట్‌గా తయారుచేసి పూయవలెను (50 గ్రా. పొడికి 25 మి.లీ. నీటిని కలిపిన పేస్ట్ తయారగును).తమలపాకు మొదటి సంవత్సరం తమలపాకు తోటలలో అవిశ మొక్కల మధ్య సాళ్లను చేసి సాళ్ల మధ్య మట్టిని చెక్కి అవిశ మొదళ్ల వద్దవేసి, కయ్యలు చేసి వాటి వద్ద 5 సెం.మీ లోతు 20 సెం.మీ దూరంలో ఎకరాకు 20,000 తమలపాకు తీగలను ఎన్నుకొని (6 నుండి 8 కణుపులు ఉండేటట్లు) నాటాలి. తీగలను నాటే ముందు 0.5 శాతం బోర్డో మిశ్రమం 250 పి.పి.ఎం. స్ట్రెప్టోసైక్లిన్ (250 మి.గ్రా లీటరు నీటికి) కలిపిన ద్రావణంలో 15-30 నిమిషాలు ముంచి శుద్ధిచేసి (100%×%20 సెం.మీ. దూరంలో) నాటుకోవాలి.విత్తనపు తీగను ఆరోగ్యవంతమైన తోట నుండి సేకరించాలి. తీగ నాటుటకు ముందే నీరు పెట్టడానికి అదే విధంగా మురుగు నీరు పోయే కాలువలను ఏర్పాటు చేసుకోవాలి. 8-10 మీ. పొడవు సాలుకు ఒక పులక కాలువ ఉండేలా చూసుకోవాలి. అవిశలో కాండం తొలుచు పురుగు నివారణకు దీపపు ఎరలను ఏర్పాటు చేయాలి. రెండవ సంవత్సరం తోటలలో మొదటి సంవత్సరపు తోటలలో చేపట్టిన పనులు చేయాలి. ఆకులను ప్రతి నెలలో ఒకసారి కోయాలి. దానితో పాటుగా తీగలను దింపకం చేయాలి.క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ (మధ్యకాలిక రకాల) నారును పోసుకొనే సమయం. కాప్సికం పాలీహౌస్‌లో సాగు చేసుకొనే కాప్సికం నారును



నాటుకోవాలి. వంగ మరియు బెండ పంటలలో మొవ్వ మరియు కాయతొలుచు పురుగు నివారణకు తలవాల్చిన కొమ్మలను త్రుంచి, పుచ్చు కాయలను ఏరి నాశనం చేయాలి. ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా సైపర్ మెత్రిన్ 1 మి.లీ. లీటరు నీటిలో కలిపి రెండుసార్లు 10 రోజుల వ్యవధిలో కాయలు కోసిన తర్వాత పిచికారీ చేయాలి.కందకు రెండవ పక్షంలో (80 రోజులకు) రెండవ దఫా 33 కిలోల నత్రజని, 33 కిలోల పొటాష్ ఎరువులు (72 కిలోల యూరియా, 55 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) వేయాలి. అన్నబేధి 5 గ్రా., నిమ్మఉప్పు 1గ్రా., జింక్ సల్ఫేటు 3 గ్రా., మెగ్నీషియం సల్ఫేటు 3 గ్రా., ఎలిగారం (బోరాన్) 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి అవసరాన్ని బట్టి 10 రోజుల వ్యవధిలో 2 నుండి 3 సార్లు పంటపై పిచికారి చేయాలి. వర్షాకాలంలో ఆకుమచ్చ తెగులును గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.మునగ వార్షిక రకాలకు ఎకరానికి 250 గ్రా. గింజలను పాలిథీన్ సంచులలో గాని నేరుగా పొలంలో గాని విత్తుకోవాలి. పాలిథీన్ సంచులలో విత్తిన విత్తనాలను 35-40 రోజుల తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. విత్తనాలు మొలకెత్తడానికి 10-15 రోజుల సమయం పడుతుంది. బహువార్షిక రకాలను కూడా ఈ నెలలో నాటుకోవచ్చు. బహువార్షిక రకాలను 5-8 సెం.మీ. మందం మరియు 90-100 సెం.మీ. పొడవు గల కొమ్మ కత్తిరింపుల ద్వారా వ్యాప్తి చేయవచ్చు. ఎకరానికి 160 కాండం ముక్కలు కావాలి. పెండలంలో నాటిన 4045 రోజుల తరువాత కూలీలతో కలుపు తీయించాలి. రెండవ దఫాగా ఎకరానికి 28 కిలోల యూరియా, 18 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి తేలికపాటి తడి ఇవ్వాలి. చేమగడ్డలో వర్షాలు అధికమై గాలిలో తేమ అధికంగా ఉన్నప్పుడు ఆకుమచ్చ తెగులు త్వరగా వృద్ధి చెంది, ఎక్కువ నష్టాన్ని కలుగజేస్తుంది. దీని నివారణకు మాంకోజెబ్ 2.5 గ్రా. లేదా కార్బెండజిమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేయాలి లేదా మెటలాక్సిల్ ఎమ్.జడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి 20 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసి తెగులును అరికట్టవచ్చును.ఉల్లిలో బోదెలు 30 సెం.మీ. ఎడంలో చేసి బోదెకు రెండువైపులా 10 సెం.మీ. ఎడంలో నాటుకోవాలి. నారును 20 మి.లీ. మలాథియాన్ 10 గ్రా. కార్బెండజిమ్ 10 లీ. నీటిలో కలిపిన ద్రావణంలో 20 నిమిషాలు ముంచి నాటితే చీడపీడల బాధ తగ్గుతుంది. ఖరీఫ్ కాలంలో ఆగష్టు నెలలో మొదటి 15 రోజుల్లో, రబీలో డిసెంబర్ మొదటి పక్షంలో నాటుకుంటే మంచి దిగుబడులు వస్తాయి.కర్రపెండలం మొక్క చుట్టూ మొలిచిన కలుపును కూలీలతో తీయించి, మిగతా కలుపును ఎద్దులతో నడిచే గొర్రుతో లేదా పవర్‌వీడర్‌తోగాని అంతరకృషి చేయాలి. రెండవ పక్షంలో (నాటిన 60 రోజులకు) రెండవ దఫా ఎకరాకు 8 కిలోల నత్రజని మరియు 8 కిలోల పొటాష్ ఎరువులు (17.5 కిలోల యూరియా మరియు 13.5 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్) మొక్కకు రెండువైపులా గుంతల్లో వేసి మట్టితో కప్పాలి. ఎరువులు వేసిన వెంటనే తేలికపాటి తడి ఇవ్వాలి. మొక్కకు బలంగా ఎదురెదురుగా వున్న రెండు కొమ్మలను ఉంచి మిగిలిన వాటిని తొలగించాలి. ప్రతి మొక్క చుట్టూ గొప్పు చేసి, మొక్క మొదట్లోకి మట్టిని ఎగదోయాలి. తెల్లదోమను నివారించడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1 గ్రా. లేదా ప్రొఫినోఫాస్ లేదా ట్రైజోఫాస్ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి ఎకరానికి 200 లీటర్ల మందు ద్రావణాన్ని 15%--%20 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.

**పూల తోటలు:** గులాబి తోటల్లో వచ్చే నల్లమచ్చ మరియు ఆకు తినే పురుగు నివారణకు మచ్చలు ఆశించిన ఆకులను తీసివేసి కార్బెండజిమ్ 1 గ్రా. మరియు మోనోక్రోటోపాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.చామంతిలో నీరు నిలువ ఉండకుండా చూడాలి. మట్టిని ఎగదోసి పైపాటుగా వాము పంటకు నేలను 2-3 సార్లు దున్ని తయారుచేసుకోవాలి. ఆఖరి దుక్కిలో ఎకరాకు 5 టన్నుల పశువుల ఎరువుతో పాటు, 15 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను వేసుకోవాలి.పసుపులో కలుపుతీత, అంతర కృషి చేపట్టాలి. విత్తిన 30 రోజులకు మొదటి దఫా నత్రజని ఎరువు యూరియా రూపంలో ఎకరానికి 50 కిలోలు అదే మోతాదు వేపపిండితో కలిపి వేయాలి. అధిక తేమ శాతం వల్ల ఆశించే ఇనుపధాతు లోపమును 10 లీటర్ల నీటికి 50 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్/100 గ్రా. అన్నబేధిని 5 గ్రా. నిమ్మఉప్పుతో పాటు 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. ఆకులు ముదురు, లేత ఆకుపచ్చ చారలతో కనిపించినప్పుడు జింకుధాతు లోపముగా గుర్తించి లీటరుకి 5 గ్రా. జింక్ సల్ఫేట్‌ను 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేసుకోవాలి. పొగచూరు లక్షణాలతో నల్లి సోకినట్లయితే 3 గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 5 మి.లీ. డైకోఫాల్ లేదా 3 మి.లీ. జోలోన్ మరియు 0.5 మి.లీ. జిగురు లీటరు నీటికి కలిపి ఆకుల అడుగు భాగం తడిచేలా పిచికారి చేయాలి. ఆకుమచ్చ తెగులు ఆశించినట్లయితే తగు సస్యరక్షణ చేపట్టాలి.మిరపలో సాలు తోటలకై రెండవ వారం వరకు విత్తనాన్ని ఎదబెట్టుకోవచ్చును. జూల్కైలో ఎదబెట్టిన సాలు తోటల్లో ఒత్తు పీకి, పాదుల

# పంటల బీమా.. అన్నదాతకు ఉంటుందా ధీమా..!

ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగినప్పుడు రైతుల్ని ఆర్థికంగా ఆదుకోవడానికి పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టారు. 2019 ఖరీఫ్ నుంచి డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చారు. ఇది ఏపీ వరకు మాత్రమే పరిమితం. పంటల బీమా పథకానికి సుదీర్ఘ చరిత్ర ఉంది. ఉచిత పంటల బీమా రైతుల్లో ధీమా పెంచింది. రాష్ట్రంలో సాగు చేస్తున్న ప్రధాన పంటలన్నింటికీ ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించింది.రుణాలు తీసుకునే రైతులైనా, తీసుకోని వారైనా పంటల బీమా కింద ఒక రూపాయి చెల్లించి తాము పండిరచే పంటను బీమా చెల్లించుకోవచ్చు. రైతు భరోసా కేంద్రాల్లోని గ్రామీణ వ్యవసాయ సహాయకుడు ఇ-పంటను నమోదు చేసే సమయంలోనే రైతు తన పేరును నమోదు చేయించుకోవచ్చు. దీంతో రైతులు పెద్దఎత్తున తమ పంటల్ని బీమా చేయించుకుంటున్నారు. 2018తో పోల్చుకుంటే 2021 బీమా చేయించుకున్న రైతుల సంఖ్య రెట్టింపు అయింది. 2018లో 16.69 లక్షల మందిగా ఉన్న రైతుల సంఖ్య ఇప్పుడు సుమారు 35 లక్షలు దాటినట్టు వ్యవసాయ శాఖ అంచనా. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడానికి నెల ముందు ప్రభుత్వం పంటల బీమా ప్రకటన ఇస్తుంది. ప్రస్తుతం రబీ సీజన్ ప్రారంభమైనందున రైతులు విధిగా పంటల బీమా చేయించుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఇ-పంటలో నమోదు చేసుకోవడం అనివార్యం. రైతు భరోసా కేంద్రాల్లో చేయించుకోవాలి.

దీనికి ఆధార్ కార్డు కావాలి. సాగుదారుడి వివరాలు కావాలి. నోటిఫైడ్ ప్రాంతంలో నోటిఫై చేసిన వ్యవసాయ, ఉద్యాన పంటలకు మాత్రమే పంటల బీమా వర్తిస్తుంది. సాగుదారులందరూ గ్రామ సచివాలయంలోని వీఏఏ, వీహెచ్ఏ, వీఎస్ఏ, వీఆర్వో ద్వారా ఇ-పంటలో తమ పంటల్ని నమోదు చేయించుకోవాలి. కచ్చితమైన సమాచారం కోసం, ఏ పంటను సాగు చేశారో, ఎంత చేశారో తెలుసుకోవడానికి ఇది కచ్చితంగా ఉండాలని వ్యవసాయ శాఖ ప్రకటించింది. ఉచిత పంటల బీమా అమలుతో బీమా చేయించుకునే విస్తీర్ణం కూడా పెరిగింది. 2018 లో 18.57 లక్షల హెక్టార్లుగా ఉన్న బీమా విస్తీర్ణం 2019 నాటికి 30.98 లక్షల హెక్టార్లకు చేరింది.

అంటే దాదాపు 168 శాతానికి పైగా పెరిగింది. 2021లో సుమారు 35 లక్షల హెక్టార్లకుపైగా ఉంది. ఖరీఫ్, రబీ సీజన్లలో సాగు చేసే పంటలకు విడివిడిగా నోటిఫికేషన్లు ఉంటాయి. పంటల బీమా బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్‌గా నియమించింది.దిగుబడి ఆధారంగా గుర్తించిన పంటలు (2021-2022లో) వరి, జొన్న, సజ్జ, రాగి, మొక్కజొన, మినుము, పెసర, కంది, వేరుశనగ (ర్షాధారం, వర్షాధారితం కానిది), పొద్దు తిరుగుడు, ఆముదం, చెరకు, పత్తి, మిరప, పసుపు, కొర్ర, ఉల్లి వాతావరణం ఆధారంగా గుర్తించిన పంటలు-పత్తి, అరటి, పసుపు, ఎర్ర మిరప, దానిమ్మ, వేరుశనగ, టమాటా, బత్తాయి, ద్రాక్ష.

**రెండు రకాల బీమాలు..**

రైతులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు ప్రస్తుతం అమల్లో ఉన్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా, పునర్ వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని సవరించి రాష్ట్ర ప్రభుత్వం వంద శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా అమలు చేస్తోంది.

**రెండు రకాల బీమాలు దిగుబడి ఆధారిత, వాతావరణ బీమాలు అమల్లో ఉన్నాయి..**

జనరల్ క్రాప్ ఎస్టిమేషన్ సర్వే (జీసీఇఎస్) నిబంధనల ప్రకారం దిగుబడి ఆధారిత పంటల బీమా క్లెయిమ్స్‌ను, వాతావరణ ఆధారిత బీమా క్లెయిమ్స్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందజేసే వాతావరణ డేటా ప్రకారం పరిష్కరిస్తారు. క్లెయిమ్స్ పరిష్కారానికి బీమా కంపెనీలపై ఆధార పడకుండా త్వరితగతిన పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వమే జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసింది. పంట కోత ప్రయోగాలతో నిర్ధారణ- పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చే దిగుబడి ఆధారంగా పంట నష్టం అంచనా వేసి నష్టపరిహారం చెల్లిస్తారు. అకాల వర్షాలు, తుపానులు, వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు, పంట కోసిన తర్వాత 14 రోజుల లోపు పొలంలో ఆరబెట్టిన పంటకు అంటే పనల మీద లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్లాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగితే 72 గంటల్లోపల రైతువారి నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేస్తారు.

**వాతావరణ ఆధారిత పంటల బీమా:..**

ఈ పథకంలో వాతావరణ అంశాల్కైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి, తేమ వాటిల్లో హెచ్చుతగ్గుల ఆధారంగా అమలు చేస్తారు. ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా గుర్తించిన పంటలకు మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని అమలు చేస్తారు. ఏపీ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటీ వారి వాతావరణ నివేదికను పరిగణలోకి తీసుకుని నష్టాన్ని అంచనా వేస్తారు. రైతుల సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 155251 నెంబర్‌కు ఉచితంగా ఫోన్ చేసి కనుక్కోవచ్చు. పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరిలో ప్రణాళిక శాఖ నుంచి నివేదికలు తీసుకుని మార్చి లేదా ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లిస్తారు.

పశువుల బీమా కోసం జగనన్న జీవక్రాంతి, పశుక్రాంతి, పశువుల బీమా పథకం అమల్లో ఉన్నాయి. గతంలో ఎకరానికి వరికి రూ. 7, 8 వందలు కట్టాల్సి వచ్చేది. ఇప్పుడది కేవలం ఒక్క రూపాయికే.. రైతులు పూర్తిగా ఈ పథకాన్ని ఉపయోగించుకోవాలి. ఒక పంట పోతే మరోపంట పండిరచుకోవడానికి ఈ పథకం బాగా ఉపయోగపడుతుంది.

**రాష్ట్రంలో ప్రతి రైతునూ బీమా పరిధిలోకి తేవాలన్నదే లక్ష్యం**

రాష్ట్రంలో సాగుదార్లందర్నీ ఉచిత పంటల బీమా పరిధిలోకి తేవాలన్నది లక్ష్యమని వ్యవసాయ శాఖ కమిషనర్ హెచ్. అరుణ్ కుమార్ చెప్పారు. ఏద్కైనా నష్టం జరిగినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా పరిహారానికి సంబంధించిన క్లెయిమ్స్‌ను పరిష్కరిస్తాం. దీనివల్ల రైతులు ఒక పంట నష్టపోతే తర్వాత పంట వేసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**ఈ పథకం సక్సెస్ కావాలంటే ఏమి చేయాలి**

ఈ పథకంపై పూర్తి అవగాహన కల్పించాలి. చాలా మంది రైతులకు ఉచిత పంటల బీమా పథకం ఉందని తెలియదు. కొందరికి అవగాహన ఉన్నా ఇది వచ్చేదా, చచ్చేదా అనే ధోరణిలో రైతులుంటున్నారు. అందువల్ల అధికారులు పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

ఇ-పంటలో నమోదు చేసే రోజే రూపాయి కట్టించుకుని బీమా చేయాలి. గ్రామ వ్యవసాయాధికారికి ఆయా గ్రామాల్లో ఉండే వాస్తవసాగుదెవరో తెలుసుగనుక ఆ ధృవపత్రాలు, ఈ ధృవపత్రాలంటూ చికాకు పెట్టకుండా



నమోదు చేయాలి. పంట నష్టం అంచనా వేయడానికి ఎక్కువ సమయం తీసుకోకుండా తక్షణమే ఇ-పంట ఆధారంగా నష్టాన్ని లెక్కించి రైతుల్ని ఆదుకోవాలి. నష్టపరిహారం, మదింపు హేతుబద్ధంగా ఉండాలి. నష్టం అంచనాకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**రైతుల కోసం ఏపీ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో కొన్ని..**

1. రైతు భరోసా పథకం కింద లబ్ధి పొందిన రైతు కుటుంబాలు (26-11-2019 నాటికి) 45,82,505
. వీరిలో భూమి ఉన్న రైతు కుటుంబాలు : 44,57,732
. భూమి లేని కౌలు రైతు కుటుంబాలు : 1,24,773
. ఇప్పటి వరకు పంపిణీ చేసిన మొత్తం : రూ. 5,230.24 కోట్లు
. త్వరలో లబ్ధి పొందనున్న రైతు కుటుంబాలు : 2,14,538
2. ధరల స్థిరీకరణ నిధి : రూ. 3 వేల కోట్లు
3. ప్రకృతి విపత్తుల నిధి : రూ. 4 వేల కోట్లు (ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు, కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు)
4. ముఖ్యమంత్రి అధ్యక్షతన అగ్రిమిషన్ ఏర్పాటు
5. ఆయిల్ ఫాం రైతుల గిట్టుబాటు ధరకు కేటాయించిన మొత్తం: రూ. 85 కోట్లు
6. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీవోల) సంఖ్య పెంపు: 171 నుంచి 271కి పెంపు
7. 45 వేల టన్నుల అరటి, 2 వేల టన్నుల మామిడి ఎగుమతి లక్ష్యం
8. బిందు సేద్యాన్ని 2.04 లక్షల హెక్టార్లకు పెంపు
9. రూ. 200 కోట్లతో ప్రతి నియోజకవర్గంలో విత్తన, ఎరువుల పరీక్షా కేంద్రాలు
10. తెగుళ్ల బారినపడ్డ కొబ్బరి చెట్ల తొలగింపునకు చెట్టుకు రూ. 1,000 సాయం
11. సరుగుడు, సుబాబుల్, జామాయిల్ రైతులకు సాయం
12. రైతు దినోత్సవంగా వైఎస్ జయంతి (జూల్కై -8)
13. కౌలు రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారు హక్కుల బిల్లు-2019
14. ఉచిత పంటల బీమా పథకానికి రూ. 2,163 కోట్లు
15. ఆక్వా రైతులకు రూ. 1.50కే యూనిట్ విద్యుత్, 17 లక్షలకూ పైగా రైతులకు లబ్ధి
16. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి రూ. 7 లక్షల సాయం
17. రైతులకు వడ్డీ లేని రుణాల పథకం
18. వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్డు ట్యాక్స్ రద్దు
19. శనగ రైతులకు క్వింటాల్‌కు రూ. 15 వందల చొప్పున మార్కెట్ వ్యత్యాస ధర చెల్లింపు
20. ఉచిత బోర్ల పథకం కింద 200 రిగ్గులను కొనుగోలుకు నిర్ణయం
21. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో శీతల గిడ్డంగి, వేర్‌హౌస్ ఏర్పాటుకు చర్యలు
22. త్వరలో సహకార రంగంలోని డైరీలకు పాలు పోసే రైతులకు లీటరుకు రూ. 4 బోనస్
23. సహకార సొసైటీల ఆధునీకరణ, అభివృద్ధికి రూ. 120 కోట్లు
24. ఇన్‌పుట్ సబ్సిడీ సకాలంలో అందేలా చర్యలు
25. త్వరలో చిరుధాన్యాల బోర్డు
26. ఆచరణలోకి రానున్న వ్యవసాయ ఉత్పాదకాల దుకాణాలు
27. త్వరలో బయోపెస్టిసైడ్స్ నియంత్రణ చట్టం
28. స్కూలు విద్యార్థుల కోసం స్థానిక రైతుల నుంచే కోడిగుడ్ల కొనుగోలుకు చర్యలు
29. టమాటా, ఉల్లి ధరల నియంత్రణకు పకడ్బందీ ఏర్పాట్లు
30. పగటి పూటే 9 గంటల విద్యుత్

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101